





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 182 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 8 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 182 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 8 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...

### ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం





- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమో దం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులా లకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఆమోదం పొందిన ఇతర నిర్ణయాలు ఇవే...**

రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజి ఏర్పాటుకు ఉచిత భూ కేటాయింపు

రాజమండ్రిలో ఓల్డ్ హేవ్ లాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల భూమి కేటాయింపు

టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం

సీతంపేట ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూ కేటాయింపు

డీపీవోల క్యాడర్ క్రమబద్ధీకరణపై ప్రతిపాదనలకు ఆమోదం

పౌర సేవలు ప్రజలకు నేరుగా అందేలా కేడర్లో మార్పులకు ఆమోదం

## టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

- అసెంబ్లీలో వెల్లడించిన విద్యాశాఖ మంత్రి
- సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని వివరణ
- విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి తెలిపారు. విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు కురిపించారు. వారిపై భారం మోపితే విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పలేరని అన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి లోకేశ్ విమర్శలు గుప్పించారు. ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికిందని గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి నివేదిక కోసమే రూ.5 కోట్లు

వివరాలు 2లో..

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

- నాగార్జున వర్సిటీ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు
- నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్




**పెన్ పవర్ డెస్క్:**ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బీఎడ్ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అయింది. బీఎడ్ మొద టి సెమిస్టర్ కు

వివరాలు 2లో..

## నన్ను మేడం అని పిలవొద్దు

- దత్తత తీసుకున్న కొమరువోలు గ్రామంలో పర్యటించిన భువనేశ్వరి
- గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న భువనేశ్వరి
- గ్రామస్తులందరూ ఒ కుటుంబంలా కలిసి ఉండాలన్న భువనేశ్వరి




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి తాను దత్తత తీసుకున్న కృష్ణా జిల్లా కొమరువోలు గ్రామంలో పర్యటించారు.

వివరాలు 2లో..

## వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు

- ఈ నెల 12న ఫీజు పోరు నిర్వహించాలన్న సజ్జల
- అదే రోజున పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని ఆదేశం
- గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ జెండా ఎగరాలన్న సజ్జల

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ముఖ్యనేతలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధినేత జగన్ నిర్ణయం మేరకు ఈ నెల 12న నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని




వివరాలు 2లో..

## పోసానికి పోలీస్ కస్టడీ... నేడు,రేపు,విచారణ

- చంద్రబాబు, పవన్ పై తప్పుడు వ్యాఖ్యలు
- టీడీపీ నేత ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నరసరావుపేట పోలీసులు
- కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు
- రెండ్రోజుల కస్టడీ విధిస్తూ నరసరావుపేట కోర్టు ఉత్తర్వులు

వివరాలు 2లో..



## కొడాలి నాని రూ. 500 కోట్ల అవినీతికి పాల్పడ్డారు...

### తక్షణమే విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకోవాలి

- కొడాలి నాని పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దోచేశారన్న వెనిగండ్ల
- మంత్రిగా ఉన్నప్పుడు భారీ స్కామ్ చేశారని ఆరోపణ
- కరోనా సమయంలో కేంద్రం పేదలకు ఇచ్చిన బియ్యం బొక్కేశారన్న గుడివాడ ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నాని పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అందాల్సిన బియ్యం బొక్కేశారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రూ. 500 కోట్ల మేర భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణమే కొడాలి నానిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. కొడాలి నాని మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి జేసీ అండతో భారీ స్కామ్ చేశారని వెనిగండ్ల తెలిపారు. కరోనా

వివరాలు 2లో..

## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఏపీ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించిన నాగబాబు
- నాగబాబు నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్

**పెన్ పవర్ డెస్క్:**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జనసేన నేత కొణిదెల నాగ బాబు నామినేషన్ వేశారు. ఏపీ అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

వివరాలు 2లో..




## రూ. 4,08,647 కోట్లతో కర్ణాటక వార్షిక బడ్జెట్...

### సినిమా టికెట్లపై కీలక నిర్ణయం తీసుకున్న సిద్ధరామయ్య ప్రభుత్వం

- సినిమా టికెట్ ధరలను రూ. 200గా నిర్ణయించాలనుకుంటున్న ప్రభుత్వం
- మల్టీప్లెక్స్ సహా అన్ని థియేటర్లలో ఇదే రేటు ఉంటుందన్న సీఎం
- మైసూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మిస్తామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కర్ణాటక అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. రూ. 4,08,647 కోట్ల బడ్జెట్ సభ ముందుకు తీసుకొ చ్చారు. మౌలిక సదుపాయాలు, మహిళా

వివరాలు 2లో..



## డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు...

### ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ

- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్ లకు కూడా ఆహ్వానం



**పెన్ పవర్ డెస్క్:**లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు

వివరాలు 2లో..

## ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?




- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిన కూటమి
- జిల్లా స్థాయి వరకే పరిమితం అంటూ తాజాగా వెల్లడి
- ఇది మోసం చేయడమేనంటూ షర్మిల విమర్శలు
- రాష్ట్రస్థాయిలో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కచ్చితంగా అమలవుతుందని, అయితే ఏ జిల్లా మహిళలు ఆ జిల్లాలోనే ఉచితంగా ప్రయాణించేందుకు అర్హులు అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడం తెలిసిందే. దీనిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్న... ఏరు దాటాక బోడి మల్లన్నలా కూటమి ప్రభుత్వ తీరు ఉందని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని ఊదరగొట్టి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు కండిషన్ అప్లై అనడం

## ఎడిటర్ వ్యూ

# సౌత్ లో డీలిమిటేషన్ రగడ

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది.నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదలుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది.ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు. సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసుకుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే.వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు.పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదూకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు. ఒకటి.. 1971 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు. అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేపొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నారు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు.బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్‌ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమిటేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

# వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు

- మొదటి పేజీ తరువాయి
విజయవంతం చేయాలని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థులు, యువతను మోసగించిన కూటమి ప్రభుత్వంపై శాంతి యుతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పార్టీ కేడర్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. అదే రోజున వైసీపీ ఆవిర్భావ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫీజు పోరు కార్యక్రమం సందర్భంగా వైసీపీ కేడర్ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందించాలని సజ్జల తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని... ఈ వేడుకల్లో మన పార్టీపై ప్రజాభిమానం ఏమాత్రం తగ్గలేదనేది వెల్లడవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉదయన్నే పూర్తి చేసుకుని... ఆ తర్వాత ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైసీపీ జెండా ఎగరాలని చెప్పారు.

# టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

- మొదటి పేజీ తరువాయి
ఖర్చుచేసిందని ఫైర్ అయ్యారు. ఈమేరకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే చాలు కేసులు పడేవని, దీంతో ఆ నోటిఫికేషన్ ఎటూ తేలేది కాదని అన్నారు. ఈ క్రమంలో లోటుపాట్లను సరిచేసి, ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకుండా త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు

తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి వివరించారు. జీవో నెం.117ను రద్దు చేసి ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు...

- మొదటి పేజీ తరువాయి
జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా...

ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# నన్ను మేడం అని పిలవొద్దు

- మొదటి పేజీ తరువాయి
గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... తనను మేడమ్ అని పిలవొద్దని, నేను మీ భువనమ్మను అని చెప్పారు. కొమరవోలుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు.
కొమరవోలును తాను ఎప్పుడూ మర్చిపోనని భువనేశ్వరి చెప్పారు. గ్రామస్తులందరూ ఒక కుటుంబం మాదిరి కలిసి ఉండాలని అన్నారు. అందరం కలిసి గ్రామానికి మంచి చేసుకుందామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో కనీసం రోడ్ల మరమ్మతు కూడా జరగలేదని అన్నారు.
పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ... దత్తత తీసుకున్న తర్వాత గ్రామాన్ని భువనమ్మ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కొమరువోలు ప్రజలు భువనమ్మ సేవలను తరతరాలుగా గుర్తుంచుకుంటారని చెప్పారు. గ్రామస్తుల తరపున భువనమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.

# ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?

- మొదటి పేజీ తరువాయి
దారుణం అని షర్మిల విమర్శించారు. "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం జిల్లా స్థాయి వరకే పరిమితం అని చెప్పడం మోసం. అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేక ఇలాంటి సాకులు చెబుతున్నారు. ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదే మరి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేశారు. రాష్ట్రాల్లో పర్యటిస్తూ విహార యాత్రలు చేశారు. పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టిన ఈ ప్రభుత్వం... రేపు పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చే సరికి నియోజకవర్గం, మండల పరిధి వరకే ఫ్రీ అంటుందేమో" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణమేనని షర్మిల స్పష్టం చేశారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే... ఆధార్ కార్డు చూపిస్తే చాలు... ఎంతదూరమైనా జీరో టికెట్ అని వివరించారు.
"ఇటువంటి మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని
అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడంలేదు. నెలకు రూ.350 కోట్లు మహిళల కోసం ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వానికి ధైర్యం చాలడంలేదు. మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా? తక్షణం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండాలని మహిళల తరపున కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# రూ. 4,08,647 కోట్లతో కర్ణాటక వార్షిక బడ్జెట్...

- మొదటి పేజీ తరువాయి
సాధికారత, సినిమా ప్రమోషన్స్ తదితర అంశాలను బడ్జెట్ లో కీలకంగా ప్రస్తావించారు. సినీ రంగాన్ని ప్రోత్సహించేందుకు టికెట్ ధరలను రూ. 200గా నిర్ణయించాలనుకుంటున్నట్టు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. మల్టీప్లెక్స్ లతో సహా రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో అన్ని షోలకు ఇదే టికెట్ ధర ఉంటుందని చెప్పారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావడం కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మైసూరులో ఒక ఫిల్మ్ సిటీ నిర్మించేందుకు

150 ఎకరాల భూమిని కేటాయిస్తున్నామని చెప్పారు. దీని నిర్మాణానికి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు. కన్నడ సినిమాలను ప్రమోట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఓటీటీ ప్లాట్ ఫామ్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు.

## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

- మొదటి పేజీ తరువాయి
నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్ బలపరిచారు. నామినేషన్ కార్యక్రమంలో లోకేశ్, నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు... తన నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కొడాలి నాని రూ. 500 కోట్ల అవినీతికి పాల్పడ్డారు...

- మొదటి పేజీ తరువాయి
సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించిన రేషన్ బియ్యం దోచేశారని ఆరోపించారు. గుడివాడలో 40 వేల రేషన్ కార్డులు ఉండగా... కేవలం 12 వేల కార్డులకు మాత్రమే బియ్యం సరఫరా చేసి మిగిలిన బియ్యం దోచేశారని చెప్పారు. కేవలం గుడివాడలోనే ఈ మేరకు అవినీతికి పాల్పడితే... మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా ఏ మేరకు అవినీతికి పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కొడాలి నాని అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేయాలని కోరారు. ఆయనకు సహకరించిన అధికారులు, రైసు మిల్లర్లపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

- మొదటి పేజీ తరువాయి
సంబంధించి ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్ అయింది. కాలేజీల యాజమాన్యాలే పేపర్ లీక్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావును మీడియా వివరణ కోరగా... పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు సీడీ ద్వారా పేపర్ రిలీజ్ చేశారని, అది బయటికి ఎలా లీకైందో తెలియదని బదులిచ్చారు. కాగా, నిన్న జరిగిన పరీక్షలోనూ క్వశ్చన్ పేపర్ అరగంట ముందే బయటికి వచ్చినట్టు తెలుస్తోంది.

## పోసానికి పోలీస్ కస్టడీ... నేడు,రేపు,విచారణ

**పెన్ పవర్ డెస్క్:**టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళికి కేసుల సమస్యలు ఇప్పట్లో తప్పేలా లేవు. ఒక కేసులో బెయిల్ వచ్చిందని సంబర పడాలో, మరో కేసులో కస్టడీ విధించారని బాధపడాలో తెలియన విచిత్ర పరిస్థితిలో పోసాని చిక్కుకున్నారు. తాజాగా ఆయనకు నరసరావుపేట కోర్టు పోలీస్ కస్టడీ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లపై పోసాని తప్పుడు వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేత కిరణ్ ఫిర్యాదుతో పల్నాడు పోలీసులు ఇటీవల కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసులో పోసానిని పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్న నరసరావుపేట పోలీసులు ఆయనను కోర్టులో హాజరుపరిచారు. కోర్టు పోసానికి ఈ నెల 13 వరకు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో పోలీసులు పోసానిని కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు నేడు విచారణ చేపట్టింది. పోసానిని రెండ్రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో నరసరావుపేట పోలీసులు రేపు, ఎల్లుండి పోసానిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. పోసానిపై ఏపీలో 17 వరకు కేసులు నమోదైనట్టు తెలుస్తోంది.

## విశ్రాంతి తీసుకోండి... లేకపోతే సభ నుంచి సస్పెండ్ చేయిస్తా

### మంత్రి నిమ్మలతో లోకేశ్ సరదా సంభాషణ



రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతో బాధపడుతూ కూడా విధులు నిర్వర్తిస్తుండడం పట్ల సహచర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఇవాళ అసెంబ్లీ లాబీలో నిమ్మల, లోకేశ్ సరదాగా మాట్లాడుకున్నారు. మంత్రి నిమ్మల చేతికి ఇంజెక్షన్ కేనలా ఉండడాన్ని గమనించిన లోకేశ్... నిన్న ఆ చేతికి ఉంది... ఇవాళ ఈ చేతికి వచ్చింది అంటూ ఆరా తీశారు. నిన్న చేతికి కేనలా ఉండడం చూసే, బయటికొచ్చి ఆ విషయం అడిగానని తెలిపారు. అందుకు నిమ్మల బదులిస్తూ... రాత్రి హైదరాబాద్ కూడా వెళ్లొచ్చానని వెల్లడించారు. మీరు విశ్రాంతి తీసుకోవాలి... లేకపోతే సభ నుంచి సస్పెండ్ చేయమని చెప్పమంటారా... అంటూ లోకేశ్ చమత్కరించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సున్నితంగా మందలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.

# అన్ని రంగాలలో మహిళలు ప్రగతిని సాధించాలి

**నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: నగర మేయర్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి7:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగర ప్రజలకు శుక్రవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వకాలంలో ఇంటి గడప దాటని మహిళలు ఈరోజు ఏ రంగంలోనైనా అగ్రగ్రామిలని, సైన్యము నుండి సైన్స్ వరకు, వ్యవసాయం నుండి వ్యాపారం వరకు, కవిత్వం నుండి క్రీడల వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని, ఈ సందర్భంగా ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన ఆనవాయితీగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.నారీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని రంగాలలో



మహిళలు మరింత ప్రగతిని సాధించాలని నగర మేయర్ పత్రికా పరంగా తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గత ప్రభుత్వంలో బీసీలకు తీరని అన్యాయం



- త్వరలో "ఆదరణ" పనిముట్లు
- కుటమి ప్రభుత్వంలో బీసీలకు 86,464 కోట్లు కేటాయింపు
- ఎమ్మెల్యే వంశీ కృష్ణ ప్రశ్నకు మంత్రి సవిత సమాధానం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 7:** అసెంబ్లీ సమావేశాలలో బీసీ సంక్షేమంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించిన అంశాలపై స్పందించిన మంత్రి సవిత. బీసీల అభ్యున్నతి పై దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావన పై ఆమె స్పందిస్తూ గత ప్రభుత్వం కాలంలో బీసీలకు 56 కార్పొరేషన్ పెట్టి ఎటువంటి నిధులు లేకుండా బీసీలకు అన్యాయం చేశారని, మహానాయకుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదే స్ఫూర్తినీ కొనసాగిస్తూ బీసీ ల సర్వతోభ్యున్నతికి తోడ్పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 86,464 కోట్లు కేటాయిస్తే,గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 136 వేల కోట్లు మాత్రమేకేటాయించారని దీన్నిబట్టి బీసీలు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.మంత్రి లోకేష్ లకు ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పలు అంశాలను సభ దృష్టికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తీసుకువెళ్ళారు. బీసీ కార్పొరేషన్ ద్వారా మన ప్రభుత్వము ప్రత్యేకమైన నిధులు మంజూరు గురించి, అదేవిధంగా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న సమయంలో బీసీలకు కారులోన్లు,పలు పనులకు లోన్లు ఇచ్చేవారమని ఇప్పుడు వాటిని కొనసాగిస్తామా, కులవృత్తులకు పనిముట్లు చాలా అవసరమని వారికి సబ్సిడీ ద్వారా పనిముట్లు అందజేస్తమా,కార్పోరేషన్ ద్వారా హస్తకళాకారులకు , సాంప్రదాయ వృత్తుల వారికి ఆర్థికంగా సహకరం పై,పలు కులవృత్తులపై ఆధారపడిన వారికి విద్య పరంగా, వ్యాపార పరంగా మనం సహకారం పట్ల మనం కల్పించే ఆర్థిక సదుపాయాలు గురించి మరియు శెట్టి శెట్టిబలిజ , ఈత,గవర ,పెరిక ,మత్స్యకారులు,యాదవ,నాయి బ్రాహ్మణ, ఇతర బీసీ కులాల అభ్యున్నతికి ఆర్థికంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను తెలియపరచాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించిన అంశాలపై

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ నా బీసీలు నా కాపులు అని కులాలు చీల్చి గత ప్రభుత్వం ఓటు వేయించుకొని మోసం చేసిందని చెప్పారు. 2025-26 బడ్జెట్లో వాటి మీద ప్రభుత్వం బీసీలకు రూ.47,556 కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీలకు స్వయం ఉపాధి పథకాల కోసం రూ.1,977 కోట్లు, ఆదరణ పథకం కింద రూ 1000 కోట్లు ప్రకటించామని,కులవృత్తుల వారికి కులాల వారీగా సంక్షేమ పథకాలకు కేటాయించామని, 56 బీసీ కార్పొరేషన్ లో కొన్ని కార్పొరేషన్లు ఏర్పాటు కోసం ఇంకొన్ని కార్పొరేషన్ల కోసం ముఖ్యమంత్రి నిర్దేశించారు వారి జనాభా ప్రకారం నిధులు కేటాయించడానికి ప్రతిపాదనలు చేశామని మంత్రిఅన్నారు.

# సాగర్ నగర్ లో బీచ్ బ్యూటిఫికేషన్



**మధురవాడ అభివృద్ధికి రూ.108 కోట్లతో ప్రతిపాదనలు**

**రూ. 3 కోట్ల పనులకు శంకుస్థాపనలు**

**నాణ్యతలో రాజీ వద్దని ఎమ్మెల్యే గంటా ఆదేశం**

**భీమిలి, పెన్ పవర్, మార్చి 7 :**జీ.వీ.ఎం.సీ మధురవాడ జోన్ లోని నాలుగు వార్డుల్లో రూ. 108 కోట్లతో అభివృద్ధి పనులను ప్రతిపాదిస్తున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు చెప్పారు. జోన్ పరిధిలోని 5 వ వార్డు లో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మీ డియాతో మాట్లాడుతూ పరదేశిపాలెం, బోయ పాలెం, మారికవలస, వికలాంగుల కాలనీ, సాయిరాం కాలనీ, శారదానగర్, బొట్టవానిపాలెం లలో నిర్మించనున్న రోడ్లు, డ్రెయిన్లకు,అసంపూ ర్తిగా ఉన్న రెండు కళ్యాణ మండపం నిర్మాణా నికి రూ. 3 కోట్ల ఖర్చు చేయనున్నట్టు వివరిం చారు. సాగర్ నగర్ లో రూ. 15 కోట్లతో చేప ట్టనున్న బీచ్ బ్యూటిఫికేషన్ పనులకు శనివా రం శ్రీకారం చుడతామన్నారు. 2014-19లో 80 శాతానికి పైగా పూర్తయిన అనేక పనులను వైసీ పీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించా రు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనులను చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని నాయకులకు సూచించారు.అసెంబ్లీ సమావే శాల తర్వాత టిడ్కో ఇళ్లు, వార్డుల్లో సమస్యలు తదితర అంశాల పరిష్కారంపై ప్రణాళికా బద్ధం గా ముందుకు వెళతామని పేర్కొన్నారు. నాణ్య తలో రాజీ పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజధాని



అమరావతిలో హైకోర్టు, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఉంటుందని, రుషికొండ భవనా ల్లో హైకోర్టు ఏర్పాటు చేసే అవకాశం ఉండదని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి రాజు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, పార్టీ నాయకులు పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యన్నారాయణ, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, సోంబాబు, గరే గుర్నా థ్, పాసి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ సందర్శన వాంబే కాలనీలోని అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే గంటా సందర్శిం చారు. భోజనం చేయడానికి వచ్చిన వారితో కలిసి పదార్థాల రుచి చూశారు. భోజనం నాణ్య త, పరిమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ లో పదార్థాలు, సమ య పాలన వంటి విషయాలను అడిగి తెలుసు కున్నారు. అంతకు ముందు వికలాంగుల కాలనీ లోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

## రీ-సర్వే ప్రక్రియ పరిశీలన, అధికారులకు దిశాని ర్దేశం

## రైతులతో మాటామంతీ.గ్రామ సచివాలయం, పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 7 :**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధ వారం ఆనందపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. గొట్టిపల్లిలో శుక్రవారం పర్య టించిన ఆయన అక్కడ జరుగుతున్న రీ-సర్వే, ఈ-పంట ప్రక్రియలను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. రైతు లకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. డ్రోన్, రోవర్ ద్వారా రీసర్వే జరిగిన తీరును సునిశితంగా పరిశీలించారు. సర్వే పూర్తి అయిన తర్వాత గ్రామసభ నిర్వహించాలని, పూర్తి వివరాలను రైతుల ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతుల వినతులను, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో స్థానిక రైతులతో కలెక్టర్ కాసేపు వివిధ అంశాలపై మాట్లాడారు. రీ-సర్వే, ఇతర సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.గ్రామ సచి వాలయం, పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ మండల పర్యటనలో భాగంగా గొట్టిపల్లి గ్రామ సచివా లయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చే శారు. ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బం దిని ఆరా తీశారు. పలు నివేదికలను, సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించిన ఆయన సిబ్బం ది సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచిం చారు. ప్రజలకు నాణ్యమైన సేవలను వేగంగా అందించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందిం చాలని ఉపదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ప్రజలకు వైద్యప రమైన సేవలను మెరుగైన రీతిలో అందించాలని సూచించారు.



సర్వే విభాగం ఏడీ సూర్యారావు, ఆనందపురం తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఎంపీడీవో, సర్వే, వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరు లు పర్యటనలో ఉన్నారు.

# అంగన్వాడీల మహాధర్నకు ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదు

- అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి.
- గ్రాట్యుటీ అమలు చేయాలి.
- మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇవ్వాలి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 07.**అంగన్వాడిల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల10 తేదీన చలో విజయవాడ మహాధర్నాకు ఏపీ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ..అంగన్వాడీ యూనియన్ పిలుపు మేరకు ముంచంగిపుట్టు మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సిడిపిఓకు అంగన్వాడి యూనియన్ నాయకులతో ఈ నెల 10 తారీఖున ధర్నా కార్యక్రమానికి సంబంధించిన మెమొరాండం ఇవ్వటానికి వెళ్ళితే ప్రభుత్వం నుండి అనుమతి లేదని సిడిపిఓ తెలిపారని, అంగన్వాడీల మహాధర్నాను ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రాలు చేసిన మా పోరాటం జరిగి తీరుతుందని సిడిపిఓకి హెచ్చరించడం జరిగిందన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు పెంచి, గ్రాట్యుటీ అమలు చెయ్యాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ విడుదల చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడీలకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అలాగే సర్వీసులో ఉండి మరణించిన వారికి మట్టి ఖర్చులకు 20వేలు, సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడ ఇవి వర్తింపచేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 10తారీఖున విజయవాడలో జరుగు మహాధర్నాలో అంగన్వాడీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకములు సృష్టించిన ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు



పార్వతి చిలకమ్మ పాల్గొన్నారు.

# కైలాసగిరి పై మంటలు అలుముకున్న దట్టమైన పొగలు

**మంటలను అదుపు చేసిన అగ్నిమాపక అటవీశాఖల సిబ్బంది**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 7:** ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కైలాసగిరి పై ఈ రోజు ఉదయం వ్యాపించిన మంటలు దట్టమైన పొగలను చూసిన ఎంవిపి పరిసర ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.వివరాల్లో వెళితే కైలాసగిరి పై ఉన్న అనవసరపు సామాగ్రిని,చెత్తను రోప్ వే సిబ్బంది తగలపెట్టడం వలన సంభవించిన పరిణామమని సిబ్బంది అధికారులకు తెలియజేశారు.అగ్నిమాపక అటవీ శాఖల సిబ్బంది మంటలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ విషయమై ఛైర్పర్సన్ మరియు మెట్రోపాలిటన్ కమీషనర్ జరిగిన సంఘటన విచారణ చేపట్టి సిబ్బందిని అప్రమత్తం చేశామని సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.



# అసెంబ్లీలో బీ.సీల అభ్యున్నత పై చర్చ

**దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**
**కార్పొరేషన్ల కోసం ముఖ్యమంత్రి దశా దిశా నిర్దేశించారు**
**బీసీ సంక్షేమంపై వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించిన అంశాలపై సమాధానం ఇచ్చిన మంత్రి సవిత**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 7** :అసెంబ్లీలో బీసీల అభ్యున్నతపై దక్షిణ నియో జకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావిం చారు. గత ప్రభుత్వ కాలంలో బీసీలకు 56 కా ర్పొరేషన్ లో పెట్టి ఎటువంటి నిధులు లేకుండా బీసీలకు అన్యాయం చేశారని తెలిపారు. మహా నాయకుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే స్ఫూర్తిని కొనసాగి స్తూ బీసీ ల సర్వతోభ్యున్నతికి తోడ్పడుతు న్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం బీ.సీ.లకు పెద్దపీట వేస్తుందని, కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే 86,464 కో ట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం ఐదు సంవత్స రాలలో ?136 వేల కోట్లు మాత్రమే కేటాయిం చారని ,దీన్నిబట్టి బీసీలు పట్ల కూటమి ప్రభు త్వానికి ఉన్న చిత్తశుద్ధిని గుర్తు చేశారు. ఈ సం దర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ముఖయమంత్రి పవన్ కళ్యాణ్ కి,మంత్రి లో కేష్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలను సభ దృ ష్టికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తీసుకువెళ్ళారు. బీసీ కార్పొరేషన్ ద్వారా మన ప్రభుత్వ ము ప్రత్యేకమైన నిధులు మంజూరు గురించి,అదే విధంగా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారం లో వున్న సమయంలో బీసీలకు కారులోన్లు,ప లు పనులకు లోన్లు ఇచ్చేవారు అవి కొనసా గిస్తామా, కులవృత్తులకు పనిముట్లు చాలా అవసరం వారికి సబ్సిడీ ద్వారా ఏమైనా పనిముట్లు అందజేస్తమా, కార్పోరేషన్ ద్వారా హస్తకళాకారులకు , సాంప్రదాయ వృత్తుల వారికి ఏమైనా ఆర్థికంగా సహకరం పై, పలు కులవృత్తులపై ఆధారపడిన వారికి విద్య పరంగా, వ్యాపార పరంగా మనం సహకారం పట్ల , బీసీ కార్పొరేషన్ లో లేని మిగతా బీసీ కులాల వారికి మనం కల్పించే ఆర్థిక సదుపా యాలు గురించి, శెట్టి శెట్టిబలిజ ,ఈత, గవర , పెరిక ,మత్స్యకారులు, యాదవ ,గవర,నాయి బ్రాహ్మణ, ఇతర బీసీ కులాల అభ్యున్నతికి ఆర్థికంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను తెలియపరచాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కోరారు. వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించిన అంశాలపై వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ నా బీసీలు నా కాపులు అని కులాలు చీల్చి గత ప్రభుత్వం ఓటు వేయించుకొని మోసం చేసింద ని చెప్పారు. 2025-26 బడ్జెట్లో వాటి మీద ప్రభు త్వం బీసీలకు రూ.47,556 కోట్లు కేటాయించిం దని తెలిపారు. బీసీలకు స్వయం ఉపాధి పథకా ల కోసం రూ.1,977 కోట్లు, ఆదరణ పథకం కిం ద రూ 1000 కోట్లు ప్రకటించామని,కులవృత్తు ల వారికి కులాల వారీగా సంక్షేమ పథకాలకు కేటాయించామని, 56 బీసీ కార్పొరేషన్ లో కొన్ని కార్పొరేషన్లు ఏర్పాటు కోసం ఇంకొన్ని కార్పొరేషన్ల కోసం ముఖ్యమంత్రి దశా దిశా నిర్దేశించారు వారి జనాభా ప్రకారం నిధులు కేటాయించడానికి ప్రతిపాదనలు చేశామని మంత్రి సమాధానం ఇచ్చారు.

## 9న జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చెయ్యండి-ఆదివాసీ జెఏసి




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 7**:ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి వార్షిక ఉద్యమ కార్యాచరణ పై మార్చి 09 న చింతూరులో జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని
ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి గౌరవ సలహాదార్లు కొండగొర్రి ధర్మరావు,అరిక నీలకంఠం,రాష్ట్ర వైస్ చైర్మన్లు మొట్టడం రాజబాబు,మొడియం శ్రీనివాస్ రావు,తెల్లం శేఖర్,బంగారు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి,ఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామరావుదొర,రంపచోడవరం డివిజన్ కన్వీనర్ పి. కామరాజు జెఏసి కేంద్ర కమిటీ సభ్యుడు మడావి నెహ్రూ,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కంగాలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రోజురోజు ఏజెన్సీ ప్రాంతంలో చాపకింద నీరుల గిరిజనేతరల వలసలు పెరుగుతూ ఆదివాసీ సమాజన్ని అణచివేస్తున్నారని, షెడ్యూల్డ్ ప్రాంత సంపదను అక్రమంగా దోచుకుంటూ,పక్కలో బల్లెంలా ఉంటూ ఆదివాసీ చట్టాలను ఆదివాసీ ప్రజా ప్రతినిధులతోనే తొలగించే విధంగా కుట్ర చేస్తున్నారని, ఈ విధానాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి కమిటీలను బలోపేతం చేసుకుంటూ,షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం,
గిరిజన సలహా మండలి (టీఎంసీల) ఏర్పాటు, టిఏసి భవన్ నిర్మాణం,
భూబదాలయింపు నిషేధచట్టం పటిష్టంగా అమలు చేయాలని,ప్రత్యేక ఉప కలెక్టర్ (గిరిజన సంక్షేమం) కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి వారితో పని చేయించాలని,
పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించినప్పుడే వారిని తరలించాలని,భూ సేకరణలో జరిగిన అక్రమాలపై ప్రత్యేక విచారణ కమిషన్ వేయాలని,పీసా భవనాలు నిర్మించి,నిధులు కేటాయించాలని ఇలా పలు డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి రాష్ట్ర కమిటీతో పాటు శ్రీకాకుళం, మన్యం పార్వతీపురం , అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల కమిటీ సభ్యులు, మరియు చింతూరు డివిజన్ కమిటీ సభ్యులతో పాటు ముంపు మండల కమిటీ బాధ్యులు,సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

## విశాఖలో వాలంటీర్ల అఖిలపక్ష ధర్నా

- కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చండి
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లకు న్యాయం చెయ్యండి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 7**:రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లకు న్యాయం చెయ్యాలని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని నాలుగు వాలంటీర్ల సంఘాలు ఐక్యంగా శుక్రవారం విశాఖపట్నంలో ధర్నాచౌక్ గాంధీ విగ్రహం దగ్గర అఖిలపక్ష దీక్షా కార్యక్రమం ప్రజా గ్రామ వార్డ్ వాలంటీర్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి గంధం దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.
గత ప్రభుత్వం 2.6 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, వాలంటీర్స్ వ్యవస్థ తీసుకొని వచ్చి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేర్చే విధంగా ఐదువేల వేతనంతో ఏర్పాటు చెయ్యడం జరిగిందని నేడు ప్రస్తుత ప్రభుత్వం అసలు ఆ వ్యవస్థే లేకుండా విచ్ఛిన్నం చెయ్యడం, మమ్మల్ని రోడ్డున పడేసిన తీరు సాటి మనిషి ఎవరికైనా భాదిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాలంటీర్లును మభ్యపెట్టి నేడు అధికారం వచ్చాక మొహం చాటేసిందని ఏపీ ప్రజా గ్రామ వార్డ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం మాకు న్యాయం చెయ్యకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని మీరు ఇచ్చిన హామీలే కదా మేము అడిగేది మేము జీతం పెంచమని ఏరోజు అడగలేదు ఎన్నికల్లో భాగంగా మాయమాటలు నమ్మి మోసపోయాం మమ్మల్ని తక్షణమే విధుల్లోకి తీసుకొని మాట నిలబెట్టుకోవాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుమాయూన్ భాష అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దండి ప్రియాంక మాట్లాడుతూ న్యాయం జరిగే వరకు వాలంటీర్స్ పక్షాన నిలబడతామని దీక్షా శిబిరానికి వచ్చి వాలంటీర్లకు హామీ ఇచ్చారు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ
కరోనతో రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే ప్రాణాలకు తెగించి ఇంటింటికి నిత్యవసర సరుకులు మందులు అందజేయడం, ముంపు గ్రామాల్లో ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయ పరుచుకుంటూ సేవలందించారు నేడు మిమ్మల్ని రోడ్డున పడేయడం భావ్యం కాదని వాలంటీర్లు వ్యవస్థపై అవగాహన లేకుండా నాడు మేనిఫెస్టోలో పెట్టి 10000 చేపిస్తామని నమ్మబలికి ఈరోజు వాడ దాటక ముందు వాడమల అన్న వాడ దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టుగా ప్రభుత్వ వైఖరి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ వాలంటీర్ల సంఘం అధ్యక్షులు కొమ్మ రాంబాబు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ల సంఘం సలహాదారు ఈదర గోపి చంద్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.ఎస్.జే అచ్యుతరావు అల్లూరి జిల్లా వాలంటీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము సురేష్ బాబు, జిల్లా నాయకులు ప్రసాద్ కొండమ్మ, అలాగే రాష్ట్ర నాయకులు రాజేష్,జగదీష్, వాసు, వెంకట సుబ్బయ్య,ప్రజా గ్రామ వార్డ్ వాలంటీర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా నాయకులు కోడూరు లక్ష్మణ్,రాము, చంద్రశేఖర్,శ్యాంకుమార్, మనోహర్, శ్రీనివాస్, అమ్మోరు, పార్వతి,రాజు, అజార్, తదితరులు పాల్గొన్నారు,

## డ్రోన్స్ తో పేకాట స్థావరం పై రైడ్





- నేర నియంత్రణలో డ్రోన్స్ వినియోగిస్తున్న విజయనగరం జిల్లా పోలీసులు
- శివారు ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగు, పేకాట, కోడి పందాలు ఆడుతున్న వారిపై డ్రోన్స్ తో నిఘా పెడుతున్న జిల్లా పోలీసులు

**విజయనగరం క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, మార్చి 7** : విజయనగరం పట్టణం వైఎస్ఆర్ నగర్ శివార్ల లో పేకాట ఆడుతున్న వారిపై విజయనగరం 2వ పట్టణ పోలీసులు మార్చి 6 రాత్రి రైడ్ నిర్వ హించి, పేకాట ఆడుతున్న వ్యక్తుల ఆచూకీని కనిపెట్టి, కేసు నమోదు చేసి,9మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.6,570/-ల నగదును సీజ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ మార్చి 7న తెలిపా రు. ఎస్పీ మాట్లాడుతూ - విజయనగరం 2వ పట్టణ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమా చారంతో వైఎస్ఆర్ నగర్ శివార్లలో పేకాట ఆ డుతున్న వారిపైకి డ్రోన్లను పంపి, శివారు ప్రాం తంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్న ట్లుగా నిర్ధారించుకొని, వారిపై దాడి నిర్వహించి నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. పేకాట ఆడుతు న్న వ్యక్తుల ఆచూకీని కనిపెట్టేందుకు డ్రోన్ విని యోగించామన్నారు. డ్రోన్ ద్వారా కొంతమంది వ్యక్తులు పట్టణ శివార్లకు చేరి, పేకాట ఆడుతు న్నట్లు, పేకాట స్థావరం వద్ద కొన్ని బైకులు కూడా ఉన్నట్లుగా ముందుగా గుర్తించామన్నారు. విజ యనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రైడ్ నిర్వహించా రన్నారు.పోలీసుల రాకను గమనించిన పేకాట రాయుళ్ళు పారిపోవడానికి ప్రయత్నించగా వారి ని వెంబడించి, 9మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.6,570/-ల నగ దు, 9 బైకులు, 7 మొబైల్ ఫోన్లును సీజ్ చేసా మన్నారు. పట్టుబడిన నిందితులపై కేసు నమో దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.అదే విధం గా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న నలు గురు వ్యక్తులను డ్రోన్స్ సహా యంతో గుర్తించి, వారిపై నాలుగు ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమో దు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.నేర నియం త్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్య కలాపాల నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగిం చాలని, శివారు ప్రాంతాలపై నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదే శించారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో 270 మందికి వైద్య పరీక్షలు

- 32 మందికి శాస్త్ర చికిత్సలకు ఎంపిక
- దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ కేంద్రంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు తెలిపారు. శుక్రవారం దారకొండ గ్రామపంచాయతీ కేంద్రంలో పాడేరు ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, జీకే వీధి పోలీసు అధికారులు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దారకొండ, సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డీకే హిమబిందు, మస్తాన్ వల్లి లు సాధారణ ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని 270 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. అలాగే 32 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసామని, ఈనెల 10వ తేదీన శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. అలాగే వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని, నాటు వైద్యం పసర మందులకు దూరంగా ఉండాలని గిరిజనులకు తెలియజేశామన్నారు. గర్భిణులు తరచూ ఆరోగ్య తనిఖీలు చేయించుకొని ఆసుపత్రి లో ప్రసవం పొందాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జికె వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, సీలేరు ఎస్సై రవీంద్ర, శంకర్ ఫౌండేషన్ ఆప్తాలామిస్ట్ కే, రమేష్ బాబు, ఏంఎల్ హెచ్ పి లు నాగమణి,లోవకుమారి పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎస్పీ





**సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కా రానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ**


**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 7** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, శుక్రవారం జిల్లా పోలీ సు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వ హించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీక రించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ పోలీసు సిబ్బం ది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తాన న్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాల యంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయం గా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాప రాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## పరవాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 7** : పరవాడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరవాడ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ పాటించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిపై సమగ్రంగా పరిశీలించారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి వినియోగదారుల వివరాలను సేకరించి వారిపై నిఘా పెట్టాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. నేరాల నివారణకు గస్తీ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలలో జరిగే ప్రమాదాల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు (మహిళా పోలీస్‌లు)తో కలిసి స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్‌స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, ఎస్సైలు కృష్ణారావు, మహాలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఎంపీ భరత్, భీమిలి ఎమ్మెల్యే గంటాను కలిసిన సింహాచలం ఈవో

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 7 :** శ్రీ వరాహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు శుక్రవారం విశాఖ ఎంపీ భరత్ మరియు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వీరికి స్వామివారి శాలువాతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. వీరితో దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీ వరాహ లక్ష్మినృసింహ స్వామివారి గరుడ సేవ




**సింహాచలం, పెన్ పవర్, మార్చి 7 :** శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## బివికే స్కూల్ 3వ వార్షికోత్సవంలో పాల్గొన్న కరణంరెడ్డి నరసింగరావు తదితరులు.



**గాజువాక : పెన్ పవర్, మార్చి 07:**షీలానగర్ బివికే ప్రాథమిక పాఠశాలలో 3వ వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన బివికే పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటే విద్యతో పాటు దేశభక్తి కూడా పెరుగుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను దేశానికి అందిస్తున్న భారతీయ విద్యా కేంద్రం అభినందనీయం అన్నారు.

## నేడు దండకారణ్య కేంద్ర రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యుల సమావేశం

మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ



**గూడెం కొత్త వీధి/ చింతపల్లి, పెన్ పవర్ మార్చి 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రాల్లో మార్చి 8వ తేదీన దండకారణ్య కేంద్ర రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించటం జరుగుతుందని దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడా ఆనంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చింతపల్లి లో గల గిరిజన భవన్ లో ఉదయం 10 గంటలనుండి సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందని, అలాగే మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం దండకారణ్య విమోచన సమితి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దండకారణ్య విమోచన సమితి, దండకారణ్య ఉద్యోగ సమితి, దండకారణ్య విద్యార్థి సమితి సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో..




### శ్రీ కల్కి వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవానికి భద్రతా ఏర్పాట్లు

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 7 :** శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవానికి మరియు నక్కపల్లి డిగ్రీ కాలేజ్ మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణలను క్షేత్ర స్థాయిలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాలకు భద్రతను కట్టుదిట్టం చేసేందుకు 300 మంది పోలీసులతో బందోబస్తుకు ఏర్పాట్లు చేశారు. అనకాపల్లి, నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉపమాకలో శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ మహోత్సవం మార్చి 9 నుండి 17 వరకు జరుగనున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి తొమ్మిది రోజుల పాటు సుమారు లక్ష మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో 300 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు భద్రతను సెక్టార్లుగా విభజించి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం, భద్రత కోసం, కళ్యాణ వేదిక, రథోత్సవ మార్గాలు, బంధురు సరస్సు పరిసరాల్లో భద్రతా, భక్తుల క్యూ లైన్లను సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మఫ్టీలో పోలీసుల మోహరింపు గొలుసు దొంగతనాలు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగ్ నియంత్రణ, రహదారిపై వ్యాపారాలను నిరోధించడం, ఆలయ మార్గంలో వాహనాల నిలిపివేత నివారణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు, సీసీ కెమెరాలు, నిరంతర మానిటరింగ్ కోసం తాత్కాలిక కంట్రోల్ రూంలు, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు డ్రోన్స్ వినియోగం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, క్యూ లైన్ల భద్రత కోసం బ్యారికేడ్ల ఏర్పర్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు: మార్చి 10న నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి గౌరవ హోం మినిస్టర్ వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. ఈ సందర్భంగా కాలేజ్ మైదానాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.బి డిఎస్పీ బి.అప్పారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, నక్కపల్లి ఇన్‌స్పెక్టర్ కె.కుమార్ స్వామి, నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ, ఐటీ కోర్ ఎస్ఐ సురేష్ బాబు, ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 7 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసులు ఉమ్మడిగా స్కూల్ బస్సుల తనిఖీలు





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 7 :** రవాణాశాఖ మరియు అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు కలిసి ఉమ్మడిగా స్కూల్ బస్సుల తనిఖీలను నిర్వహించారు. అనకాపల్లి, రింగ్ రోడ్ వద్ద రవాణాశాఖ అధికారులతో కలిసి 15 స్కూల్ బస్సులపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించామని, దీనివల్ల 5 స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు జరిమానాలు విధించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, విద్యా సంస్థలు తమ బస్సులను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతోంది. ఈ తనిఖీలలో జిల్లా రవాణాశాఖ అధికారులు రమణ, గోపికృష్ణ, అమృత గ్రీష్మ మరియు గీత కావ్య పాటు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్సై శేఖరం పాల్గొన్నారు.

# క్రీడారంగా అభివృద్ధికి తోడ్పాటు,

- క్రీడా విధానం పై అసెంబ్లీలో ప్రస్తావించిన
- దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- గత వైసిపి ప్రభుత్వం కాలంలో క్రీడారంగానికి గ్రహణం పట్టింది
- ప్రతి నియోజకవర్గంలో 50 వేల మంది సామ ర్థ్యం కలిగిన ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయా
- క్రీడల్లో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి ప్రోత్స హించాలి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 7** :క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వెయ్యడం మంచి పరిణామమని విశాఖ దక్షిణ నియోజ కవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. క్రీ డలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లో కేష్,క్రీడ మంత్రి నిధులు కేటాయిం చినందు కు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ క్రీడల లో గుజరాత్ హర్యానా పంజాబ్ రాష్ట్రా ల్లో అత్యధిక పథకాలు సాధిస్తున్నాయని, ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ వన్ గా ఉండడానికి చర్యలు తీ సుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.అయితే క్రీడారంగంలోని 2019 నుంచి 2023 వరకు ఉన్న ప్రభుత్వం పూర్తిగా రాజకీయమ యం చేసే సింది అన్నారు. దీంతో నిజమైన అసోసియేషన్లు రాజకీయ నాయకులు చేతు ల్లోకి వెళ్లిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూట మి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ అద్భు తంగా ఉందన్నారు. అయితే దీనిని సమర్థవం తంగా సమన్వయం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంద న్నారు. అసలు క్రీడా అసోసియేషన్లు పూర్తిగా క్రీడాకారులతో ఉందా లేదా అందులో రాజకీయ నాయకులా ప్రమేయం ఉందా అని సంబంధం చేసుకోవాలని సూచించారు. బ్యాడ్మింటన్, కబడ్డీ అసోసియే షన్ ఇప్పటికీ గత ప్రభుత్వ మద్దతుగా పనిచే స్తుందని తెలిపారు. ప్రతీ నియోజ కవర్గంలో ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని అ న్నారు. తద్వారా మరింత మంది క్రీడాకారుల ను తయారు చేసేందుకు అవకాశం కలుగుతుం దన్నారు. మరోసారి ప్రభుత్వం ఈ క్రీడా సంఘా లపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ కోరుతు న్నాం అన్నారు.

# హెల్మెట్ దారణ, ప్లాస్టిక్ నిషేధంపై దమ్ము శ్రీనివాస్ విస్తృత ప్రచారం



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 7 :** హెల్మెట్ దారణ మరియు ప్లాస్టిక్ నిషేధంపై జీవీఎంసీ పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు విస్తృత్తి ప్రచారం నిర్వహించారు. స్థానిక గోపాలపట్నం బంక్ జంక్షన్లో పోలీసుసిబ్బందితో స్వయంగా హెల్మెట్ ధరించి మేఘాఫోన్తో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు, ప్రజలు, వ్యాపారస్థులకు వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనన్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేదించాలని, భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ విడనాడి, గుడ్డ సంచులు ఉపయోగించి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వాహనాల మీద ప్రయాణించేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించి, సురిక్షతంగా గమ్యస్టానాలకు చేరాలని, దమ్ము శ్రీనివాస్ చేస్తున్న అవగాహన కార్యక్రమానికి జీవీఎంసీ అధికారులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అభినందనలు తెలియచేసారు.

## నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన




**సింహాచలం, పెన్ పవర్, మార్చి 7 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# ఏపీఎంఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






## ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖసిటీ కమిషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చి

**విశాఖపట్నం, ఎన్ పవర్, మార్చి 7 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం విశాఖపట్నం, విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబురెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు లత, ఏపీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, సురేష్, విశాఖ జిల్లా కార్యవర్గ బృందం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర పోలీస్ కమీషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చీ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత సమాజంలో కొంతమంది మహిళలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా తనను తాను సంరక్షించుకుంటూ ఒక శక్తిగా మలుచుకుని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విషయాల్లో నిలదొక్కుకుని ముందుకు సాగాలన్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇటీవల మహిళా జర్నలిస్ట్ సంఘాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా జర్నలిస్టులను శాలువా కప్పి, మెమొంటోలను అందజేసి, సత్కరించారు. మీడియా తరపున మహిళలకు అన్ని విధాలగా న్యాయం జరిగే విధంగా మహిళా జర్నలిస్టులు అండగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, మహిళలకు పంచిపెట్టారు.

# కుల ఆదాయ ధ్రువపత్రాలకు ఆన్లైన్ చేయటంలో నిర్లక్ష్యం చేయవద్దు

సచివాలయం సిబ్బందిని హెచ్చరించిన తహసిల్దార్ టి. రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 7:**పంచాయితీ సచివాలయాల ద్వారా అందించే కుల,ఆదాయ,కుంటుంబ సభ్యుల దృవపత్రాల అన్ లైన్ నమోదులో తప్పులు లేకుండా డిజిటల్ అసిస్టెంట్ లు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్ లైన్ చెయ్యాలని మండల తహశీల్దార్ టి.రామకృష్ణ సూచించారు.శుక్రవారం రింతాడ గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు.కొన్ని రోజులుగా ఆన్లైన్ చేయకుండా వదిలేసిన కుటుంబ సభ్యుల దృవ పత్రాల కోసం పెట్టుకున్న దరఖాస్తులను చూసి సిబ్బంది పై ఆగ్రహించారు.ధ్రువపత్రాల కోసం వచ్చే అర్జీదారులను గ్రామ సచివాలయంలో చుట్టూ తిప్పించుకోకుండా వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని హెచ్చరించారు.కుల,ఆదాయ కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల నమోదు మరియు మ్యుటేషన్ చేసేటప్పుడు ఇంటిపేరు, కులం, ఉప కులం, భూమి సర్వే నంబరు, ఉప సర్వే నెంబరు, భూమి విస్తీర్ణం వంటి వివరాలు నమోదు చేసేటప్పుడు తప్పిదాలు జరగకుండా జాగ్రత్త పాటించాలన్నారు.రెవెన్యూ సేవలపై సచివాల సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు,గ్రామ సచివాలయంలో అందించే రెవెన్యూ సేవలలో ఆలస్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



- చింతపల్లి ప్రథమ శ్రేణి సివిల్ జిడిషియల్ జడ్జి ఎంరోహిత్.

**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 7:** ఉన్నత,కళాశాలల్లో చదివే విద్యార్థినిలు ప్రస్తుతం రాజ్యాంగంలో అమలు చేస్తున్న చట్టాలు, హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తద్వారా విద్య తో పాటు సామాజిక, రాజకీయ, పరిపాలన, ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి ఎం. రోహిత్ అన్నారు. మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ' మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అధితి గా హాజరై విద్యార్థిని లకు న్యాయ పరమైన చట్టాలు, పోక్సో చట్టంపై విద్యార్థులను ఉద్దేశించి పూర్తి అవగాహన కల్పించారు. నేటి సమాజంలో విద్య ఎంత అవసరమో, చట్టాలు, పలు వ్యవస్థలపట్ల, సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ సుధా, పారా లీగల్ వాలంటీర్స్ పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీస్ శాఖ అధికార్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి





- మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో
- సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 7 :**వైద్య శిబిరంలో పాల్గొని, వైద్య సేవలందించిన తిరుమల మెడికవర్ స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బం దివైద్య శిబిరానికి హాజరైన 150 మంది మహి ళా ఉద్యోగులు, పోలీసు కుటుంబాల మహిళ లు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పుర స్కరించుకొని జిల్లా పోలీసుశాఖలో పని చేస్తు న్న మహిళా ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలకు జిల్లా కేంద్రం లోని పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వ హించిన వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్ ముఖ్య అతిధిగా హాజరై, మార్చి 7న ప్రా రంభించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మా ట్లాడుతూ – మహిళా సాధికారత వారోత్సవా ల్లోభాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళా పోలీసు ఉద్యోగులు మరియు పోలీసు కుటుంబాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వ హించేందుకు వైద్య శిబిరాన్ని నిర్వహించామ న్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుం బంలో మిగిలిన సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావున, ప్రతీ మహిళ తన వ్య క్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నా రు. కుటుంబంలో ఇంటి బాధ్యతలు నిర్వహించే మహిళ అనారోగ్యం పాలైతే, వారి కుటుంబం మొత్తం అస్తవ్యస్తం అవుతుందన్నారు. కావున, ప్రతీ మహిళ తన ఆరోగ్యంను పని ఒత్తిడితో నిర్లక్ష్యం చేయకుండా, ప్రాథమిక స్థాయిలో ఆరో గ్య సమస్యను గుర్తించి, చికిత్సను పొందాలన్నా రు. అంతర్జాతీయ మహిళాదినోత్సవంను పుర స్కరించుకొని పోలీసు ఉద్యోగులు, పోలీసుకు టుంబాల మహిళల ఆరోగ్యంను పరీక్షించేందు కు తిరుమల మెడికవర్ ఆసుపత్రివారి సహ కారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ వైద్య శిబిరంలో గైనిక్ స్పెషలిస్టు డా.యము న, జనరల్ ఫిజీషియన్ డా.జీవిత పాల్గొని, మ హిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స నిర్వహించారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న మహిళలెవ రికైనా ఇతర స్పెషలిస్టు వైద్యుల సహాయం, చికిత్స అవసరమైతే, వారిని మెడికల్ ఆసుప త్రికి తరలించి, చికిత్స అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, తిరు మల మెడికవర్ వైద్యులు గైనికాలజిస్టు డా. యుమున, జనరల్ ఫిజీషియన్ డా.జీవిత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, టాస్క్ ఫోర్స్ సిఐ బంగారు పాప, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరా వు, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్. గోపాలనాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, తిరుమ ల ఆసుపత్రి పిఆర్వోలు మురళి, సత్యన్నారా యణ మరియు ఆర్.ఎస్.ఐ.లు, మరియు ఇ తర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నా రు.

# అనారోగ్యంతో శరభన్న పాలెం ఎంపీటీసీ మృతి.




**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 7:** కొయ్యూరు మండలం శరభన్నపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ లోకుల సోమగాంధీ అనారోగ్యంతో మృతి చెందారు.ఎంపీటీసీ కి కొంతకాలంగా మూత్ర పిండాలు వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో విశాఖ కేజిహెచ్ లో వైద్యం పొందుతున్న అతను శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంపీటీసీకి నివాళు లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ, స్థానిక ప్రజాప్రతినిధులు.

అనారోగ్యంతో మృతి చెందిన శరభన్నపాలెం ఎంపీటీసీ లోకుల సోమ గాంధీ మృతి వార్త తెలుసుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి, కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పీటీసీ వారా నూకరాజు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రెగటి మూసిలినాయుడు, మండల వైసిపి పార్టీ కన్వీనర్ బండి సుధాకర్ తో పాటు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, పలువురు సర్పంచ్ లు, వైసిపి నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న వయస్సు లో అనారోగ్యంతో మృతి చెందిన ఎంపీటీసీ సోమాగాంధి మరణం వైసిపి పార్టీకి, కేడర్ కు తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతం తెలిపారు. ప్రభుత్వం నుంచి రావల్సిన వన్ని అందజేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీపీ రమేష్ బాబు లు కుటుంబ సభ్యులకు ఓదార్చి ఏ సహాయంకైన తెలియజేయాలని వారు తెలిపారు.

# పాఠశాలల్లో ఐసిడిఎస్ 'కిశోరవికాసం'..!




**కొయ్యూరు, పెన్ పవర్ మార్చి 7:** శుక్రవారం మండలంలోని గవర్నమెంట్,ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, హాస్టళ్ళు, , గురుకుల జూనియర్ కళాశాల ,కేజీబీవీ తదితర మండలంలోని 23 స్కూల్స్ లో ఉండే కిషోర్ బాల,బాలికలకు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి నేతృత్వంలో 'కిషోర వికాసం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులను తరగతి వారీగా, వయస్సు వారీగా గ్రూప్ లు చేసి వారిలో ఒక లీడర్ ని ఎన్నుకొనేల చేసి, సమావేశాలు నిర్వహించినట్టు సిడిపిఓ వివరించారు ఈ కార్యక్రమంతో పిల్లల్లో విద్య,ఆరోగ్యం,పోషణ నైపుణ్యాల మీద ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు స్వశక్తితో ముందుకు వెళ్ళేలా మార్గం సుమగం అవుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ఎస్ కే వి ప్రసాద్ హాజరవ్వగా ఈ కార్యక్రమంలో ఇంకా సీడీపీఓ, సూపర్వైజర్లు , టీచర్లు, ఎంఈఓ రాంబాబు, అన్ని సచివాలయంలో పని చేస్తున్న మహిళా పోలీసులు , మెడికల్ డిపార్ట్మెంట్ నుండి ఆశ, ఏఎన్ఎంలు, ప్రతి స్కూల్ నుండి నోడల్ టీచర్లు,అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నట్టు వివరించారు. అలాగే పిల్లలతో సిగ్నేచర్ క్యాంప్ కూడా చేయించటం జరిగిందన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న రవి అగర్వాల్, మిథాలీ మధుస్మిత





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 7 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారిని ఐఆర్ఎస్ సెంట్రల్ బోర్డు డైరెక్ట్ టాక్స్ ఛైర్పర్సన్ రవి అగర్వాల్ మరియు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ మిథాలీ మధు స్మిత శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పర్యవేక్షకులు జి వి ఎస్ కె ప్రసాద్ మరియు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక ప్రసాదం అందజేశారు.

# ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**విశాఖపట్నం, పెన్ పవర్, మార్చి 7 :** అనకాపల్లి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. విశాఖపట్నం, కైలాసగిరి, ఆర్మ్డ్ రిజర్వ్ ఏ.ఆర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, వివిధ విభాగాలను సమీక్షించారు. ఈ సందర్శనలో ఆయుధాగారం, మోటర్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం, డాగ్ స్క్వాడ్ మరియు ఇతర విభాగాలను పూర్తిగా పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా వివిధ విభాగాల రికార్డులను, ఆయుధాల నిర్వహణ, వాహనాల పనితీరు, శిక్షణా ప్రమాణాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల్లో పనితీరు మరియు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచేలా తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు: మన్మథరావు, రామకృష్ణారావు తదితర అధికారులు హాజరై కార్యాచరణను సమీక్షించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మన్యం గాయకుడు సతీమణి అంబిడి చంద్రకళకు సన్మానం!




**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/ గూడెం కొత్త వీధి పెన్ పవర్, మార్చి 8:** నేడు మహిళా దినోత్సవం సందర్భంగా మన్యం గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ సతీమణి అంబిడి చంద్రకళకు సింహాచలం దేవస్థానం వారు సన్మానించడం కొరకు ఆహ్వానం పంపినట్లు తెలిసింది. తాను వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అయినప్పటికీ నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న తన భర్త డాక్టర్ దుడ్డు సత్యనారాయణకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. తన భర్త చేస్తున్నటువంటి ప్రజాసేవకు తాను అన్ని విషయాలలో చేదోడువాదోడుగా ఉంటూ ఆయనకు అన్ని విషయాలు సహకరిస్తున్నారు. ఉపాధ్యాయురాలైన చంద్రకళకు దేవస్థానం వారు సన్మానిస్తున్నట్లు తెలియడంతో పలువురు అభినందిస్తున్నారు.

# సమర్థవంతంగా చందనోత్సవం

తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ.ఓకు గంటా సూచన





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం, మార్చి 7.** :ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా సింహాద్రి అప్పన్న చందనోత్సవం జరగాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత అనుభవాలను సమీక్షించుకుని సమర్ధ నిర్వహ ణకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపా రు. సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పూర్తి అదనపు బాధ్యతలు తీసుకున్న దేవా దాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ (రాజ మహేంద్రవరం) కె.సుబ్బారావు శుక్రవారం ఆయ న్ని మర్యాద పూర్వకంగా కలిశారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏప్రిల్ 30 న జరగనున్న చందనో త్సవాన్ని సవాలుగా తీసుకుని జిల్లా యంత్రాం గం సహకారంతో విజయవంతం చేద్దామన్నారు. ఏప్రిల్ 8 న జరిగే కళ్యాణోత్సవం, ఏప్రిల్ 30 న జరిగే చందనోత్సవం ఏర్పాట్లపై త్వరలోనే స మీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఈఓకు గంటా సూచించారు. పంచ గ్రామాల భూ సమ స్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పెందుర్తి, గాజువాక తదితర ప్రాంతాల్లో ఎమ్మార్వోగా పని చేసిన తనకు సింహాచలం భూ సమస్యపై పూర్తి అవ గాహన ఉందని సుబ్బారావు ఆయనకు తెలి పారు. సింహాచలం నృసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు ఈ.ఓ అందజేశారు.

# మార్చి 10న జీకే వీధిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

జీకే వీధి సీఐ వి.వరప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 7**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మార్చి 10వ తేదీన అనగా సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గూడెం కొత్తవీధి సిఐ వి. వరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీస్ శాఖ మరియు వైద్య శాఖ సారాధ్యంలో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంటి సంబంధిత వ్యాధి గలవారు వచ్చి ఉచితంగా ట్రీట్మెంట్ పొందవచ్చునని, ఎవరికైనా సర్జరీ చేయాల్సి వస్తే వారికి విశాఖపట్నం తీసుకొని వెళ్లి అక్కడ మూడు రోజులు ట్రీట్మెంట్ కూడా సర్జరీస్ కూడా చేసి మళ్ళీ వాళ్ళకి ఇక్కడికి తీసుకొని వచ్చి డ్రాప్ చేయడం జరుగుతుంది.ఇదంతా కూడా ఉచితంగానే జరుగుతుంది. కాబట్టి ఎవరైతే ఈ కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారో వాళ్ళంతా కూడా ఇక్కడికి వచ్చి, సరైన ట్రీట్మెంట్ తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.అలాగే అదే రోజు చిన్నపిల్లల వైద్యులు కూడాను వస్తారు.అలాగే ఈ కీళ్ల సంబంధిత వ్యాధులు కూడాను ఆర్థోపెడిషన్ కూడా వస్తారు దానికి సంబంధించి కూడాను ఎవరికైనా ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే వచ్చి ఉచితంగా వైద్యం పొందవలసిందిగా కోరుతున్నాము అని సీఐ వి. వరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలి






- జీవీఎంసీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం.సత్యవేణి

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ మార్చి 7:** మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం.సత్యవేణి పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సర్వీసెస్ (జెమ్స్) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ మహిళా అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. జీవీఎంసీలో మహిళా దినోత్సవం ఏర్పాటు చేసిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సర్వీసెస్ (జెమ్స్) వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు ఎంతో ఆర్థికంగా ఎదిగినా ఇంకా వారికి అన్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళలలో చిన్నప్పటి నుంచే మనోధైర్యాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యుదయానికి ఎన్నో కార్యక్రమాలు చేసిందని, ఆదాయము లక్ష రూపాయలు కన్నా తక్కువ ఉన్న కుటుంబాలను లక్షకు పైగా ఆదాయం వచ్చే మార్గాన్ని వారికి చూపిస్తుందని తెలిపారు.

మహిళలు ఇటు ఉద్యోగం తో పాటు ఇంటిని చక్కదిద్దే పనిని కూడా చేస్తారని వారి సేవలు వెలకట్టలేనివన్నారు.

అనంతరం జీవీఎంసీ ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తూ, ఆర్థికంగా బలపడి, మనోధైర్యంతో, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని తెలుపుతూ అందుకు నేడు భారతదేశ ఆర్థిక శాఖ మంత్రి ఒక మహిళ అని గుర్తు చేశారు.

తదుపరి భీమిలి జోనల్ కమిషనర్ పి.ప్రసన్నవాణి మాట్లాడుతూ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె మహిళగా తన విద్యాభ్యాసాన్ని ఉద్యోగ నిర్వహణలో అనుభవాల్ని పంచుకున్నారు. అన్ని రంగాలలో మహిళలు పురోగతి సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు.

అనంతరం జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు మాట్లాడుతూ ఉద్యోగంతో పాటు ఉద్యమాలలో, సామాజిక ,సంక్షేమ కార్యక్రమాల్లో కూడా మహిళలు అధికంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు అధికంగా పాల్గొనే ఉద్యమాలు అన్ని పురోగతిని సాధించాయని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ జెమ్స్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులందరికీ జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణిని, ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబను, జోనల్ కమిషనర్ ప్రసన్నవానిని జీవీఎంసీ మహిళా అధికారులు, ఉద్యోగులు దుశ్శాలువులతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్ ఈ ఎస్ ఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి సుబ్బలక్ష్మి, విశాఖ ప్రధాన కార్యదర్శి ఇ.అప్పలరాజు, జెమ్స్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవి, ట్రెజరర్ వి.సన్యాసిరావు, వై.మూర్తి, వి.నారాయణరావు లతోపాటు జీవీఎంసీ మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వైసిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు

- గుడివాడ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లిని సంప్రదించిన కార్యకర్త కుటుంబ సభ్యులు
- విశాఖ దక్షిణ వైసిపి నాయకులను అప్రమత్తం చేసిన వాసుపల్లి
- అరెస్ట్ అయిన కార్యకర్తను విడిపించిన వాసు పల్లి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 7** :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత వైసిపి నాయకుల పై కార్యకర్తలపై అలాగే సోషల్ మీడియా కార్యకర్తలపై దాడులు పెరిగి పోయావని విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసిపి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరో పించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి కేంద్రీకరించకుండా వైసిపి కేడర్ను టార్గెట్ చేయ డం ప్రారంభించిందని దుయ్యబట్టారు.ఇప్పటికే పలువురు నాయకుల పైన కార్యకర్తల పైన సోష ల్ మీడియా కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని మండిప డ్డారు.ఈ క్రమంలోనే గుడివాడ నియోజకవర్గం సంబంధించిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త




శ్యామ్ సుందర్ అనే యువకుడును విశాఖ వన్ టౌన్ పోలీసులు తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు.శ్యామ్ సుందర్ కుటుం బ సభ్యులు పరిస్థితిని తెలుసుకొని వారికి పార్టీ అండగా నిలబడాలని భావించి వెంటనే అతనికి షూరిటీ ఇప్పించి 41 నోటీసు ద్వారా తక్షణమే విడిపించడం జరిగిందన్నారు.

అప్రమత్తమైన వైసీపీ క్యాడర్.గుడివాడ నియోజకవర్గానికి సంబంధించి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త శ్యాంసుందర్ విశాఖ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేయడంపై స్పందించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే నియోజకవర్గ వైసీపీ నాయకులను అప్రమత్తం చేసి తక్షణమే పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లవలసిం దిగా చెప్పడం జరిగింది.వైసీపీ బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, 29వ వార్డు అధ్యక్షులు పీతల వాసు, 33 వ వార్డు అధ్యక్షులు ముత్తా బత్తుల రమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షు లు తాడి రవితేజ, నియోజకవర్గ సోషల్ మీడి యా ప్రెసిడెంట్ బేవర మహేష్, కంటుముచ్చు సాగర్, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు సూర్య, సో షల్ మీడియా ఆక్టివేట్ గోపిరాజు వంక తదిత రులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అక్కడ సీఐతో మాట్లాడి షూరిటీ ఇప్పించి 41 నోటీసు ద్వారా శ్యామ్ సుందర్ ను విడిపించడం చేశారు

ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు అలాగే నియోజ కవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.


# దక్షిణ నియోజకవర్గ పేదల ఆపద్బాంధవు

**మైనార్టీ వర్గానికి చెందిన ఓ పేద వధువుకి**

**వాసుపల్లి రూ.5000 ఆర్థికసాయం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 7** :మైనార్టీ వర్గానికి చెందిన ఓ పేద వధువు వివా హ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సాయం అందించా రు దక్షిణ నియోజకవర్గ పేదల ఆపద్బాంధవు డు వాసుపల్లి గణేష్ కుమార్ నిర్విరామ సేవ కార్యక్రమంలో భాగంగా ఆశీలమెట్ట కార్యాల యంలో ముస్లిం వధువు కి ఐదువేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో తనపై ఎంతో ప్రేమ అభిమానాలు చూపించే ము స్లిం మైనారిటీలకు ఎప్పుడు అండగా ఉంటానని వెల్లడించారులి. మహమ్మద్ సలీం రషీద బేగం కుమార్తె వివాహ వేడుకలకు వాసుపల్లిని ఆహ్వానించారు. ఈ మేరకు ఒక్కటి కాబోతున్న పర్వీణ్( షాహిన్), మహమ్మద్ సుభాని జంట నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని సుఖసం తోషాలతో నిండాలని ఆకాంక్షించాలి.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధి కార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా సెక్రటరీ అమ్మాజీ, 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతక మాణిక్యాలరావు, 35వ వార్డ్ అధ్యక్షుడు ఆలూ పన కనకా రెడ్డి, 39వవార్డ్ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్,42వవార్డ్ అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్, లిం గం శ్రీను,అరుగుల రాజు, వాసుపల్లి రాజు కోరా డ సురేష్, నౌషద్,వేణు,బుల్లెట్ రవి, తమ్మినేని శ్రీను,రోజా, రమణి,అజయ్, చింతకాయల వా సు, రాంరాజు



తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఎం.ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు సత్కారం






**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖనగర పోలీస్ కమిషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చి,**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 7.** :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు లత,ఏపీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, సురేష్, విశాఖ జిల్లా ఏపీఎంఎఫ్ కార్య వర్గ బృందం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని విశాఖపట్నం,విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో శుక్ర వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా విశాఖ నగర పోలీస్ కమీషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో నైపు ణ్యాన్ని సాధిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత సమాజంలో కొంత మంది మహిళలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా తనను తాను సంర క్షించుకుంటూ ఒక శక్తిగా తనను తాను మలుచుకుని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విషయా ల్లో నిలదొక్కుకుని ముందుకు సాగాలన్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇటీవల మహిళా జర్నలిస్ట్ సంఘాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని మహిళా జర్నలిస్టు లను శాలువా కప్పి మెమొంటోలను అందజేసి సత్కరించారు.మీడియా తరపున మహిళలకు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలా మహిళా జర్నలిస్టులు అండగా ఉండాలని ఆకాంక్షించా రు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు.

# మీకోసంకు వినతులు వెల్లువ-143 ఫిర్యాదులు స్వీకరణ





- ఫిర్యాదులు పరిష్కానికి జిల్లా అధికారులు శ్రద్ధ పెట్టాలి
- పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని హెచ్చరించారు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ మార్చి 07.** అల్లూరి జిల్లా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక
మీకోసం కు వినతులు వెల్లువెత్తాయి.జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,డి.ఆర్.ఓ. కె. పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 143 వినతులను స్వీకరించారు.రహదారుల నిర్మాణాలు,తాగునీటి సమస్యలు,అటవీ హక్కు పత్రాలు పంపిణీ, భూ సమస్యలు,గృహాలు మంజూరు కోసం అధికంగా అర్జీలు అందాయి.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ మీ కోసంలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు.సమస్యలు పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. ఫిర్యాదుల పరిష్కారంపై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని జిల్లా అధికారులకు సూచించారు. రెవెన్యూ పరమైన సమస్యలపై రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమీక్షించాలని చెప్పారు.స్వీకరించిన ఫిర్యాదులు హుకుంపేట మండలం మత్స్యపురం సర్పంచ్ పాత్రుని చంద్రన్న పాత్రుడు మత్స్యపురం గ్రామంలో 100 మంది పోడు భూములను సర్వే చేసి 40 మందికి పట్టాలు పంపిణీ చేసారని మిగిలిన వారికి పట్టాలు పంపిణీ చేయాలని వినతి పత్రం సమర్పించారు.చింతపల్లి మండలం లోతుగెడ్డ గ్రామస్తుడు పొంగి అప్పారావు ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తును అందజేసారు.
పెదబయలు మండలం పెద కోడాపల్లి పంచాయతీ వలుగుపల్లి గ్రామానికి చెందిన అర్లాబు నాగేశ్వరరావు తన కాఫీ తోట చుట్టూ రాతి గట్టు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు.
పాడేరు మండలం దోకులూరు పంచాయతీ తోటల గొంది, గొందిగరువు గ్రామాలలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కె. శ్రీను, ఎం. ఇరుగు,వి.రాంబాబు తదితరులు అర్జీని అందజేసారు.
పెదబయలు మండలం కిముదుపల్లి పంచాయతీ అరడ గూడెం,చిట్టగరువు గ్రామాలకు బి.టి రోడ్డు నిర్మించాలని సర్పంచ్ శోభారాణి వినతి పత్రం సమర్పించారు.డుంబ్రిగుడ మండలం గసభ గొంది వలస బిటి రోడ్డు నుండి మొర్రిగుడ గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మించాలని గసభ సర్పంచ్ వి.సునీత దరఖాస్తును అందజేసారు.ఈ కార్యాక్రంలో గృహ నిర్మాణ శాఖ పిడి బి. బాబు,డి.ఆర్.డి.ఏ.పిడి వి.మురళి,గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్.రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, డి. ఇ. ఓ. పి. బ్రహ్మజీ రావు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమ లత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణు గోపాల్, జి. డేవిడ్ రాజు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్,గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త. !

**ఉపాధి వ్యాపారం కోసం దరఖాస్తుకు 10 నుంచి ఓబిఎంఎంఎస్ పోర్టల్ అందుబాటులోకి**

**ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య విశాఖ జిల్లా అధ్యక్షులు వద్దాది ఉదయకుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 7. :** రాష్ట్రంలోని బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్త.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు వీలుగా వివిధ వ్యాపారాలు చేసుకు నేందుకు రుణాలు మంజూరు చేయటానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య విశాఖజిల్లా అధ్యక్షులు వద్దాది ఉదయకుమార్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు.బ్రాహ్మణ సామాజిక వర్గంలోని నిరుద్యోగ యువతియువ కులతో పాటు అర్చక, పురోహితులు కూడా ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఈనెల 10వ తేదీ నుంచి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నా రు.బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడే ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు.ఈ పోర్టల్ లో తమ పేరు న మోదు చేసుకున్న తర్వాత అభ్యర్థులు నివాస ముండేప్రాంతాలవారీగా వారి దరఖాస్తులను విడదీసి సంబంధిత మండల, మున్సిపల్ అధి కారులకు పంపించడం జరుగుతుందన్నా రు.ఈ దరఖాస్తులను అధికా రులు దరఖాస్తు చేసుకు న్న వారి అర్హతలు వారు చేసే వ్యాపార తదితర అంశాలను పరిశీలించి సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు మంజూ రుకు సిఫార్సు చేస్తా రన్నారు. ఆయా బ్యాంకులు రుణాలు మంజూ రు చేస్తాయని ఉదయకుమార్ తెలియజేశారు. అందుచేత నిరుద్యోగ యువతీ యువకులు తప్పనిసరిగా ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు ఈ దరఖాస్తులు చేసే విధానం, పూర్తి వివరాలకు చినముషిడివాడ సుజాతనగ ర్ లోగలసమాఖ్యకార్యాల యాన్నిసంప్రదించవ చ్చని ఆయన సూచించా రు. మార్చి 10వ తేదీ నుంచి ఈ పోర్టల్ అం దుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. బ్రాహ్మ ణుల సదవకాశంగా భావిం చాలని ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెంద డానికి ఇది వేదికగా ఉంటుందనిచెప్పారు. అంతేకాకుండా దరఖాస్తు చేసుకోవాలనుకున్న అభ్యర్థులు"ఈడబ్ల్యూఎస్" సర్టిఫికెట్ కూడా సిద్ధం చేసుకోవాలని కోరా రు.అవసరమైతే ఆ సర్టిఫికెట్ కూడా దరఖాస్తు తో జత చేయాల్సి ఉంటుందన్నారు.
ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.పూర్తి వివరాల కోసం 8008129 309 ఫోన్ నెంబర్ ని సంప్రదించవచ్చని, వాట్సా ప్ ద్వారా మెసేజ్ చేయవచ్చని ఉదయకుమార్ తెలియజేశారు.



# మహిళా దినోత్సవ ఉత్సవాలకు. హాజరైన ఐ.టీ.డీ.ఏ పీవో.

**గుమ్మలక్ష్మీపురం. 7 పెన్ పవర్ :** ఆదివాసి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పిలుపునిచిన. ఐ.టి.డీ.ఏ పివో ఆసుతోస్ శ్రీ వాస్తవ్ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని పార్వతీపురం ఐటీడీఏ పిఓ అసుతోస్ శ్రీ వాస్తవ్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని దుడ్డుకలు పంచాయతీ పరిధిలో గల కొత్తవలస గ్రామంలోని శుక్రవారం ఎస్ సొసైటీ ఆధ్వర్యంలోని మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం ఐటిడిఏ పిఓ అసుతోస్ శ్రీ వస్తావ్ పాల్గొని మాట్లాడారు. మహిళలు విద్యతోపాటు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు. స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మహిళలు నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వం సహకార అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గిరిజన సాంప్రదాయ దింసా, కోలాటం నృత్యలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ప్రకృతి పంటల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను సందర్శించిన పిఓ అక్కడ మహిళల రైతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఓ అసుతోస్ శ్రీ వస్తావ్ కు మహిళా సంఘాల సభ్యులు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ డైరెక్టర్ డాక్టర్ మంచుపల్లి శ్రీరామ్మూర్తి గౌరవ అతిథిగా పాల్గొనగా, గ్రామ సర్పంచ్ నిమ్మక నీలావతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, భద్రగిరి ఐసిడిఎస్ పిఓ రాజేశ్వరి, వెలుగు ఏపీఎం రామకృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణ, గిరిజన సంఘం నాయకులు నిమ్మక సింహాచలం, ఎస్ సొసైటీ అధ్యక్షులు గౌస్ మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కిశోరి వికాసం కార్యక్రమంలో బాల బాలికలకు అవగాహన కార్యక్రమం

**ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 23 పాఠశాలలు కాలేజీలలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలబాలికలకు తరగతి వారీగా వయసు వారిగా గ్రూపులుగా ఏర్పాటు చేసి వారిలో ఒకరిని లీడర్ గా నియమించటం జరిగింది. వయసులవారీగా వారికి సమావేశం ఏర్పాటు చేసి వారికి విద్య ఆరోగ్యం పోషణ నైపుణ్యాల మీద అవగాహన కల్పించడం జరిగింది. విద్య ఆరోగ్యం, భావవ్యక్తీకరణ, శారీరక మానసిక పెరుగుదల, మహిళా సంరక్షణ, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి, సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన ఆవిర్భావ విజయోత్సవ సభను జయప్రదం చేద్దాం

**జనసేన అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్య**






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్ మార్చి 7 :** పిఠాపురంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయోత్సవ సభను అందరూ పండగల జరుపుకోవాలని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అరుకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్య పాడేరులో తెలిపారు. ఆవిర్భావ సభ పార్లమెంట్ సమన్వయకర్తగా, సాంస్కృతిక కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ గంగులయ్య జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సన్నహక ఆత్మీయ సమావేశంలో పిఠాపురంలో చిత్రాడ లో జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేద్దామని కార్యకర్తలు నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవానికి తరలి రావాలని, జన చైతన్యమే జనసేన ఆశయమని, దగా పడ్డ పేదల పక్షాన నిలిచి వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయటానికి ప్రతి జన సైనికుడు వీర మహిళలు, శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టి చిరంజీవి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సీతారాం, పాడేరు ఐటి ఇంచార్జ్ సాలేబు అశోక్, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్, ఐటి టీం కోఆర్డినేటర్ అనిల్ కుమార్, వివిధ మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కొయ్యం బాలరాజు, వంతల బుజ్జిబాబు, జి లక్ష్మణ్, అల్లంగి రామకృష్ణ,సిదరి ధనేశ్వరరావు, కిల్లో బాబురావు, మజ్జి నగేష్, ఎస్ భూపాల్, కార్యనిర్వాహక సభ్యులు వంపురీరు సురేష్, నాయకులు పాంగి శివాజీ, మాదెల నాగేశ్వరరావు, తల్లే త్రిమూర్తులు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆమోదం లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన జె.ఏ.సీ ని రద్దు చేస్తున్నాం

**నూతన జేఏసీ ఏర్పాటు పై మార్చి 11 తేదీన పాడేరులో సమావేశం జయప్రదం చేయండి.**

**ఆదివాసీ ప్రజా సంఘాల వేదిక నాయకురాలు కాంగు శుభ**





**పాడేరు,పెన్ పవర్ మార్చి 07.** అల్లూరి జిల్లా 1/70చట్టాన్ని ఉల్లంఘించిన రోబ్బి శంకర్రావు పై చర్య తీసుకోవాలని ఆదివాసీ ప్రజాసంఘాలతో ఏర్పడిన జే.ఏ.సి ని తక్షణమే రద్దు చేస్తున్నమని జే.ఏ.సీ మాజీ జిల్లా నాయకులు కాంగు శుభ , కూడ సుబ్రహ్మణ్యం కూడ రాధాకృష్ణ కిలో సురేంద్ర, పాలికలకు తదితరులు ప్రకటించారు.పాడేరు లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజా సంఘాల త్యాగాల ఫలితంగా ఏర్పడిన జే.ఏ.సీ నీ కొంతమంది వ్యక్తులు ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారని,ప్రజా సంఘంతో సంప్రదించకుండా ఏకపక్షంగా జే.ఏ.సీ ని రిజిస్ట్రేషన్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.ఏకపక్షంగా కార్యాచరణలు ప్రకటించడం, ఉద్యమాన్ని ద్రోహం చేయడం అవుతుందాని అన్నారు. హక్కులు చట్టాలు పరిరక్షించడంలో జే.ఏ.సీ వైఫల్యం చెందింది.
ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమం నిర్మించడం కోసం,ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం మార్చి 11 తేదీన పాడేరులో అఖిలపక్ష ఆదివాసీ ప్రజా సంఘాలు నాయకులు ప్రతినిధులు సమావేశం నిర్వహిస్తున్నమని
ఈ సమావేశానికి జే.ఏ.సీ లో ఉన్న నాయకులను కూడా ఇన్వైట్ చేస్తామని తెలిపారు.

# పేదరికనిర్మూలనకుపీ4పునాది

**ఈ నెల 8వ తేదీ 10 రోజుల పాటు ప్రత్యేక సర్వే**

**ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు**




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 07** చింతపల్లిమండలప్రజాపరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనున్న నేపథ్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక సర్వే జరుగుతుంది

పీ4 సర్వేపై వర్క్‌షాప్ నిర్వహించడమైనది ఈ సందర్భంగా కుటుంబ వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి మొత్తం 27 ప్రశ్నల ద్వారా డేటాను సేకరించడం జరుగుతుందన్నారు. సర్వే అనంతరం మార్చి 21న సమాచార జాబితాలను గ్రామసభలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని పేదల అవసరాలను తీర్చేందుకు పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందన్నారు. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. అవసరమైతే పథకాల లబ్ధిదారుల జాబితాలో చేర్చడం జరుగుతుందే తప్ప తొలగించడం జరగదన్నారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలవుతుందన్నారు. సర్వే ప్రయోజనాలను కుటుంబాలకు క్షుణ్ణంగా వివరించి, కచ్చితమైన డేటాను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్లో పొందుపరిచేందుకు ఎన్యూమరేట్లు కృషిచేయాలన్నారు. సర్వే ప్రగతిని డ్యాష్‌బోర్డు ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 7 :** జీవీఎంసీ 90వ వార్డ్ లో సమస్యలకు ఆస్కారం లేకుండా అవి వెంటనే పరిష్కారం అవుతాయని స్థానిక కార్పొరేటర్ బొమ్మిడి రమణ అన్నారు. వార్డ్ లోని లక్ష్మీ నగర్, ఎఫ్ బ్లాక్ నందు జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ బొమ్మిడి రమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ యేలేటి సోమేశ్, స్థానిక తెలుగుదేశం

సీనియర్ మాణిక్యం, పట్నాయక్, గాడు వెంకట లక్ష్మీ, కర్మిజ్జి జ్యోతి, పోతల సతీష్, లత, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళాదినోత్సవం వేడుకలు





**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యు వి గిరి**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 07:-** చింతపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ మీటింగ్ హాల్ నందుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా ఈరోజు

పి ఆర్ టి యు మహిళ కమిటీ ఆధ్వర్యంలో జరిగినది.

కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా స్థానిక విద్యాశాఖ అధికారులు పి.బి.వి.వి ప్రసాద్, జి బోడం నాయుడు జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి, ఎస్ టి యు అధ్యక్షురాలు గిడ్డి వరలక్ష్మి పాల్గొన్నారు . నిత్యం ఇంటి పని, వృత్తిపని ఒత్తిడితో ఉండేమహిళాఉపాధ్యాయులకు ఆటవిడుపుగా వివిధ సాంస్కృతిక మరియు ఆటల పోటీలను మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించి జ్ఞాపికలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు స్టేట్ కౌన్సిల్ కొర్రు మత్యలింగం, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కే సంజీవరావు, జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట రమణమ్మ,ఉత్తర కుమారి, యశోద, కృష్ణకుమారి, కే గిరిజారాణి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సారా నిర్మూలనకు నవోదయం 2.0 ప్రారంభం



- **నాటుసారాతో అన్నీ అనార్ధాలే**
- **కాకినాడ జిల్లా కలెక్టర్**
- **షన్మోహన్ సగిలి.**

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 7 :**
నాటు సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.
శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి నవోదయం(నాటుసారా నిర్మూలన), డ్రగ్స్ నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి పొందేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు.సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తెలిపారు ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా,రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు.పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాలో గుర్తించిన 137 గ్రామాలలో తిరిగి గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అధికారులు గ్రామాలకు వెళ్ళేటప్పుడు వివిధ శాఖల అధికారులు తో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు .కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలోని 137 నాటు సారా తయారీ కేటగిరి గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఆ గ్రామాలలో నాటు సారా తయారు చేసే కుటుంబాలను గుర్తించి వారికి పూర్తి అవగాహన కల్పించడంతోపాటు వారికి స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. నాటు సారా తయారు చేసేందుకు ఉపయోగించే నల్ల బెల్లం అమ్మే వ్యాపారవేత్తలను వాటిని అమ్మకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎవరైనా నల్ల బెల్లం అమ్మినట్లయితే ఆ వ్యాపారస్తుల లైసెన్సు క్యాన్సిల్ చేయాలని ఎస్పీ అన్నారు. జిల్లా స్థాయిలో ఎప్పటికప్పుడు నాటు సారాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా డిస్టిక్ ఎస్పీ , రెవ్యూ డివిజనల్ అధికారులు , తహసిల్దార్ లు,
జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫారెస్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి , జిల్లా పౌర సంబంధాల అధికారులతో జిల్లా స్థాయి ట్రాన్స్ఫోర్ట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీ నాటుసారా తయారీ రవాణా అమ్మకాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో నాటుసారా కాయడం తరలించడం అమ్మడం వలన ఉండే శిక్షణ గురించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని నాటు సారా కాయడం అమ్మడం మానేస్తే వారికి ఉపాధి మార్గాలు ఏమేమి ఉంటాయి అనేది కూడా వివరించాలని ఎస్ పి అన్నారు. ఈ సందర్భంగా నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్,ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

## శ్రీ శ్రీ శ్రీ సకల దేవతల16 వార్షికోత్సవం





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 07:-**చింతపల్లి మండల కేంద్రంలో గల రామాలయం వీధిలో శ్రీశ్రీశ్రీ సకల దేవతల ఆలయం ఆలయ నిర్మాణం 2009 సంవత్సరం మార్చి 7 తేదీన ప్రారంభమై ఆలయ ధర్మకర్తగా గోకాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజుకి 16 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా ఉదయం నుండి శ్రీశ్రీ శ్రీసకల దేవతల గుడి పూజారి జగన్నాథం విచ్చేసిన భక్తులకు పూజలు మరియు హెూమము, కుంకుమ పూజ, అభిషేకాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఆలయం వద్ద తెల్లవారుజాము నుండి సాయంత్రం నాలుగు గంటలు వరకుభక్తులతోకిటకిటలాడింది ఈసందర్భాన్నిపురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున విచ్చేసి ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ సకల దేవతల గణేష్ యూత్ వారు గుడి వద్ద సహాయ కార్యక్రమాలుచేసి 16వ వార్షిక ఉత్సవంఘనంగా జరుపుకున్నారు

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెదిరెడ్ల బేతాళుడు, బొట్టేటి జోగేశ్వరరావు, పసుపులేటి వినాయకరావు గోకాడ తాతలు గెడ్డం వరహాలు, దోనబోయిన రమణ,తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- **జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం.**




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 07-** ఈనెల 14వ తేదీన పిఠాపురంలోని చిత్రాడాలో జరగనున్న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ సభ

విజయవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం అన్నారు. శుక్రవారం పాడేరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి నేటి వరకు మారుమూల గ్రామాల్లో ఏ అనారోగ్యం వచ్చిన డోలీలపై మోసుకెళ్లే పరిస్థితి ఇప్పటివరకు సాగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మా ప్రియతమ నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ రోడ్ల నిర్మాణ శాఖ మంత్రిగా మారుమూల గ్రామాలకు నేరుగా అంబులెన్స్ చేరుకునే విధంగా, రహదారుల నిర్మాణం చేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శిగా, నాకు బాధ్యతలను అప్పగించిన అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి వంపూరు గంగులయ్య కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మా ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం నుండి ఉదయం 9 గంటలకు భారీ సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో తరలి వెళ్ళనున్నామని ఆయన తెలియజేశారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుంచి అన్ని మండలంలో గల గ్రామ గ్రామాలకు సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి చలో పిఠాపురం సభ ను విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## కిశోర వికాసం అవగాహన సదస్సు

- **సిపిడిఓ వెంకట రమణి**




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 07:-**చింతపల్లి మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశములు మేరకు కిషోర బాలికలకు బాలురలకు, ప్రతి స్కూలు నందు టీములుగా విభజించి, కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా ఇంట్రడక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారులు . ప్రసాద్,బోడంనాయుడు, హెడ్మాస్టర్ అప్పారావు, స్కూలు టీచర్స్ సిఆర్పిఎస్, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు,పాల్గొని కిషోర్ బాలికలకు మానసిక శారీరక అవగాహన, అంశాలపై ఇంట్రడక్షన్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిడిపిఓ జివి రమణ, ఏ సి డి పి ఓ ఎం రామలక్ష్మి, సూపర్వైజర్స్ స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు మొదలగువారు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విలువైన సమాచారాన్ని తెలియజేశారు.

# 1993లో ప్రారంభం.... నేటికి అభివృద్ధికి నోచుకోని బస్ స్టేషన్










- నిండుగా ప్రయాణికులు.... అరకొరగా సర్వీసులు
- అందుబాటులో పల్లె వెలుగు బస్సులు.... అందని ద్రాక్షగా ఎక్స్ ప్రెస్ సర్వీసులు
- దూర ప్రాంతాలకు వెళ్ళాలంటే డిపోలకు వెళ్ళాల్సిందే
- స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి ఎక్స్ ప్రెస్ సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 07 :**
మెట్టప్రాంతమైన ప్రత్తిపాడు బస్ స్టేషన్ ను 1989 లో అప్పటి రవాణా శాఖా మంత్రి తోట సుబ్బారావు శంకుస్థాపన చేశారు. 1993లో అప్పటి ఎమ్మెల్యే ముద్రగడ పద్మనాభం మరియు ఏపీఎస్ఆర్టీసీ ప్రాంతీయ సలహా మండలి అధ్యక్షులు అని శెట్టి బుల్లబ్బాయి రెడ్డి ప్రారంభించారు. ప్రత్తిపాడు పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజలకు రవాణా సేవలను చెరువచేసేందుకు ఈ బస్ స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. మన్యం ప్రాంతమైన ఓమ్మంగి, రౌతులపూడి, పెద్దిపాలెం , రౌతుపాలెం వాసులకు రవాణా సౌకర్యానికి అనువుగా ఉంటుంది. ఇటు కిర్లంపూడి, రాజుపాలెం, గెద్దానపల్లి, ముక్కొల్లు, రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలకు ఇటు విజయవాడ, అటు విశాఖపట్నం వెళ్లేందుకు అనువుగా ప్రత్తిపాడు బస్ స్టేషన్ ఉపయోగపడుతుంది.

దూర ప్రాంతాలకు వెళ్లాలంటే డిపోలకు వెళ్ళాల్సిందే....

గతంలో కరోనా ముందు వరకు ప్రత్తిపాడు బస్ స్టేషన్ నుంచి ఇటు విజయవాడకు విశాఖపట్నం కు భద్రాచలానికి నర్సీపట్నం, పాడేరు వెళ్లడానికి వీలుగా పలు డైరెక్ట్ బస్సులు ఉండేవి ఇప్పుడు ఒక్క ఎక్స్ ప్రెస్ సర్వీస్ కూడా లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాలంటే కచ్చితంగా ఏలేశ్వరం, రాజమండ్రి, కాకినాడ వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పక్కనే ఉన్న ఏలేశ్వరం డిపో నుంచి ప్రత్తిపాడు మీదుగా రాజమండ్రి తుని బస్సులను నడిపితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా సర్వీసులను ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి ఆర్టీసీ సేవలను తీసుకొచ్చే విధంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కృషి చేయాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సమాచార కేంద్రం ఉన్న..... సమాచారం సున్నా




ప్రత్తిపాడు బస్ స్టేషన్ లో సమాచార కేంద్రం ఉన్నప్పటికీ అది ప్రయాణికులకు అందని ద్రాక్షగా మారింది. సమాచార కేంద్రం ఎప్పుడు ఖాళీగానే దర్శనమిస్తుంది. అందులో సమాచార అధికారి లేకపోవడంతో ప్రయాణికులకు ఏ సమయంలో ఏ బస్సు వస్తుందని సమాచారం తెలుసుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాక బస్సుల కదయికలు మరియు బస్ స్టేషన్ పర్యవేక్షణ చేసేందుకు ఎవరు లేకపోవడంతో ఏదైనా ఇబ్బంది తలెత్తితే ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

# ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముస్లింల కు ప్రాధాన్యత కల్పించాలి



**కొత్తపేట,పెన్ పవర్ మార్చ్ 7:**ఎమ్మెల్యే కోటాలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీల ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థికి ప్రాధాన్యత కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ శుక్రవారం పత్రిక ముఖంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మాజీ శాసన మండలి చైర్మన్ ప్రస్తుత ప్రభుత్వమైనార్టీ సలహాదారు ఎంఏ షరీఫ్ ని ఎంపిక చేశారని అలాగే ఈసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తూ ముస్లింలకు.ఎమ్మెల్సీగా అభ్యర్థిత్వాన్ని పరిశీలించి ఎంపిక చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు

# చట్టాల పై అవగాహనతోనే విద్యార్థులకు మెరుగైన సమాజం





**సీతానగరం, పెన్ పవర్, మార్చి:07:**బాల్య దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అన్నారు, సీతానగరం మండలంలోని సీతానగరం స్థానిక పోలీస్ స్టేషన్ లో మహిళ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో పనితీరు వివరాలను విద్యార్థినులకు పోలీస్ సిబ్బంది వివరించారు. ఈ దశ నుండే సమాజం పట్ల పూర్తి అవగాహనతో మెలగాలని బాల్యవివాహాల నిర్మూలన చట్టం, పోక్సో చట్టాల గురించి విశదీకరించి చెప్పారు. బాలికలు
చైతన్యవంతులైతేనే వారిపై జరుగుతున్న లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,

# నేటి సమాజంలో వెలుగురేఖలు మహిళలే



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 07:**నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని ప్రముఖ న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి అన్నారు. మండలంలోని మూలస్థానం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా స్వావలంబన సదస్సు సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఒక అమ్మగా జన్మనిస్తుందని, భార్యగా బాధ్యతలను మోస్తుందని, ఓ అక్కగా కష్టాల్లో తోడు నిలుస్తుందని, చెల్లిగా స్నేహాన్ని చిలిపి అల్లర్లను పరిచయం చేస్తుందని, కూతురిగా ప్రేమను పంచుతుందని ఇలా ఎన్నో రకాలుగా మహిళలు ఏదో ఒకచోట తమ కర్తవ్యన్ని నిర్వర్తిస్తూనే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భావిశెట్టి తాతాజీ, వార్డ్ మెంబర్ తోట నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జి. సీతారామ శర్మ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, ఎంఎల్ హెచ్పి సిహెచ్ఓ హెలెన్, యానిమేటర్స్ సువర్ణ, వనజ, చంద్రకళ, అంగన్వాడి విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 07:**పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని మోదుకూరు టిడిపి నాయకులు చంద్రు శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు.కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, రాంబాబు, జి మహేష్, ఎం ప్రకాష్, డి మురళి, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 07:**కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు దగ్ధమైన ఘటన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో చోటు చేసుకుంది. 216(ఏ)నెంబరు గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలా సురేష్ అనే వ్యక్తికి చెందిన కారు గ్యారేజీలో వెలుపల గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వర్కర్లు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఖరీదైన రెండు కార్లు అగ్నికి ఆహుతయాయని వాటి విలువ సుమారు ఐదు లక్షల రూపాయలు ఉంటుందని గ్యారేజ్ యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ సిబ్బంది, అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం





**సీతానగరం, పెన్ పవర్, మార్చి: 07:**సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ఎ . వి. కె చైతన్య ఆధ్వర్యంలో"ఫ్రైడే- డ్రై డే"కార్య క్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని అన్ని గ్రామాలలో నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామం లో జరిగిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పర్యవేక్షణ కోసం వచ్చిన ఎం పి హెచ్ ఓ వై.ఎస్.రాయుడు మాట్లాడుతూ ఈరోజు ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఇంటిలోను ఇంటి పరిసరాలలోను నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తద్వారా డెంగ్యూ,మలేరియా, ఫైలేరియా, చికన్ గున్యా వ్యాధులకు కారణమయ్యే దోమలు వృద్ధి చెంద కుండా చేయవచ్చని అవగాహన కార్యక్రమంనిర్వహించారన్నారు,ఎవరికైనా జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ప్రతిగ్రామంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంకు వెళ్లి అవసరమైన పరీక్షలు,మందులు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఏ ఎన్ ఎమ్ మున్నిషా, అశా కార్య కత్త దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు





## ఆధునిక టెక్నాలజీతో నేరాలకు చెక్

## మండలంలోని క్రైమ్ రేటు తగ్గుముఖం

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 7:**ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ఎస్పీ బి .కృష్ణారావు ,వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎస్పీ బి. కృష్ణారావు,మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు తగ్గిందని ప్రజలకు పోలీసులు మధ్య ఫ్రెండ్లీ సంబంధాలు నెలకొల్పుతామని అన్నారు . పోలీస్ స్టేషన్ సిబ్బందిన్ని సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నడుచుకోవాలని తెలిపారు. స్టేషన్ లో ఉత్తమ పోలీసుగా విధులు నిర్వహిస్తున్న బ్లెస్సింగ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపు జరిగే మహిళా దినోత్సవ సందర్భంగా సచివాలయం మహిళ పోలీసుల మధ్య కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళ పోలీసులకు చీరలు పంపిణీ చేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధ్యతలకు రికవర్ చేసిన సెల్ ఫోన్లు అందజేశారు . పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. బొబ్బర్లంక శివారు పిచ్చుకలంక బ్యారేజీ వద్ద వేసవిలో సంభవిస్తున్న మరణాల కు అడ్డుకట్ట వేయాలని కోరగా, పిచ్చుకలంక పరిసర ప్రాంతాలలో పరిశీలించి అక్కడ ప్రజలు వెళ్లకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము, ఆలమూరు ఎస్సై అశోక్, స్టేషన్ ఏఎస్సీలు , సిబ్బంది. సచివాలయం మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# కమలం గూటికి విజయసాయిరెడ్డి



**విశాఖపట్టణం, మార్చి 7, పెన్ పవర్:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఆయన బయటకు కనిపించకపోయినా..తెలియకపోయినా బీజేపీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉంటున్నట్లుగా తెలుస్తోంది. తాను రాజీనామా చేసిన రాజ్యసభ సీటును మళ్లీ ఆయన కోరుకోవడడం లేదు. పదవి లేకపోయినా పర్వాలేదు ఆయన బీజేపీలో చేరాలనుకుంటున్నారు. అందుకే తను రాజీనామా చేసిన స్థానంలో ఉపఎన్నిక జరిగిన వెంటనే ఆయన బీజేపీలో చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని చెబుతున్నారు.ఇప్పటి వరకూ ఉన్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ లేదా జూలై నెలల్లో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకునేందుకు విజయసాయిరెడ్డి రెడీ అయ్యారని అంటున్నారు. బీజేపీ పెద్దలు కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారని.. అలా డీల్ మాట్లాడుకున్నందునే రాజీనామా చేశారని అంటున్నారు. అయితే విజయసాయిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై కూటమి పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన తన పదవికి రాజీనామా చేసినప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గురించి చాలా పద్దతిగా మాట్లాడారు. వారిపై తాను చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయాల్లో భాగంగా చేసినవే తప్ప.. వ్యక్తిగతంగా తనకు వారితో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. విజయసాయిరెడ్డిపై అనేక కేసులు ఉన్నాయి. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఆయన ఏ2గా ఉన్నారు. అలాగే కాకినాడ పోర్టును బెదిరించి రాయించుకున్నారన్న కేసుల్లోనూ ఇటీవల ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇంకా అనేక స్కాముల్లో ఆయన పేరు ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలోఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు బీజేపీలోనే చేరాలనుకుంటున్నారు. ఆయనను చేర్చుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్



**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఎడిబి తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు.గాఖీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.


50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో 1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు, పాఠశాలలు, పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణాలను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. పలు అంతర్జాతీయ సంస్థలతో పాటు హడ్కో కూడా భారీగా రుణాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, రాజకీయ అభ్యంతరాలపై రుణాలను మంజూరు చేసే సంస్థలకు పలువురు ఫిర్యాదు చేశారు. అమరావతి నిర్మాణంపై రాజకీయంగా ఏకాభిప్రాయం లేదని ఫిర్యాదు చేయడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. డిసెంబర్ నాటికి రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉండగా అందులో జాప్యం జరిగింది.ఋ మంజూరులో జరుగుతున్న జాప్యంపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు వివరణ ఇచ్చారు. రుణాల మంజూరుపై వ్యక్తమైన అభ్యంతరాలకు వివరణ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. అయా సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. రుణాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి వచ్చిందని బ్యాంకు ఖాతాలు కూడా సిద్ధమైనట్టు తెలిపారు. రుణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని కన్నబాబు వివరించారు.

# పదవుల కోసం పాకులట..?



**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికైనా పదవుల కోసం పాకులాడుకుండా ప్రజాసమస్యలను పట్టించుకోవడం మేలు. కేవలం ప్రతిపక్ష హోదా కోసం పట్టుపట్టకుండా జనం బాట పడితే మేలంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు అసెంబ్లీకి పోనంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప రానుంటున్నారు. ఎవరి మీద అలక? జనం మీదనా? లేక ప్రతిపక్ష హోదా ఇవ్వని అధికార పార్టీ మీదనా? అన్నది ప్రజలు ఆలోచించుకునే అవకాశముంది. ఎన్నికలు ముగిసి ఏడాదవుతుంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానంటూ జగన్ మొండి కేసి కూర్చుకున్నారు. అనర్హత వేటు పడుతుందని ఒక రోజు వెళ్లి రావడం మిగిలిన రోజుల్లో సభకు డుమ్మా కొట్టడం జగన్ కు అలవాటుగా మారింది. అయితే ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప సభకు వెళ్లరా? లేకపోతే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సమావేశాల్లో పాల్గొనరా? ప్రజా సమస్యల కంటే పదవులపైనే జగన్ ఎక్కువ మక్కువ చూపుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో కలిగేందుకు ఎక్కువ అవకాశముంది. ప్రతిపక్ష హోదా ఉంటే అసెంబ్లీలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇస్తారన్నది జగన్ వాదన. అలా మాట్లాడకుండా అధికార పార్టీ జగన్ ను అడ్డుకుంటే అది ఆయనకే సానుభూతి కలుగుతుంది. మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకపోతే అప్పుడే వాకౌట్ చేసి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టొచ్చు... కానీ జగన్ అలా చేయడం లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను రానుంటూ చిన్నపిల్లాడు మంకు పట్టునట్లు వ్యవహరిస్తుండటం కూడా చూసే వారికి ఇబ్బందికరంగా ఉంది. సభలో ఏదైనా అవమానం జరిగితే సభ నుంచి శపథం చేసి బయటకు రావచ్చు. కానీ పదవి ఇవ్వడం లేదంటూ తాను పోనంటూ మొరాయించడం జగన్ ఆలోచన ఎటు వెళుతుందన్నదానికి మాత్రం వైసీపీ నేతలకే అర్థం కావడం లేదు. తాను వెళ్లకుండా, తన పార్టీ గుర్తు మీద గెలిచిన మిగిలిన పది మంది ఎమ్మెల్యేలకు కూడా జగన్ ఇదే సూత్రాన్ని అమలు చేస్తున్నారు. తాను చెడింది కాకుండా.. తన తోటి ఎమ్మెల్యేలను కూడా సభకు వెళ్లకుండా నిలువరించడం ఎందుకన్న ప్రశ్న వినపడుతుంది. వాళ్లు ఇవ్వమంటున్నా.. ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడం ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇక వైఎస్ జగన్ జనంలోకి వెళ్లాల్సిన సమయంలో ఇటు బెంగళూరు టు అమరావతి చక్కర్లు కొడుతూ కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినపడుతున్నాయి. ఇక్కడ కూర్చుని అధికార పార్టీపై విమర్శలు చేసే కన్నా జనంలోకి వెళ్లి తేల్చుకుంటే అది ప్లస్ గా మారుతుందని సూచిస్తున్నారు. కానీ జగన్ మాత్రం సంక్రాంతి నుంచి జిల్లాల పర్యటనలు వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఉగాది అంటున్నారు. ఉగాది నాటికి కూడా జనంలోకి రావడం డౌట్ గానే ఉంది. ఎందుకంటే ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో ఇంత ముందు జనంలోకి వెళ్లడం వృధా ప్రయాస అని జగన్ భావిస్తున్నట్లుంది. కానీ ఈలోపు క్యాడర్ తో పాటు నేతలు కూడా చేజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు జగన్ చెవికి సోకడం లేదు

# అంత ఫీల్ గుడ్డేనా...




**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏదో జరిగిపోతుందని అందరూ ఊహించారు. కానీ ఇచ్చిన హామీలు అమలుపరుస్తామని చెబుతున్నప్పటకీ పెద్దగా అమలు కాలేదు. పింఛన్ల మొత్తాన్ని నాలుగు వేల రూపాయలుకు పెంచడం మినహా పెద్దగా ఒరిగిందేమీ లేదన్న కామెంట్స్ క్షేత్ర స్థాయిలో వినపడుతున్నాయి. మరోవైపు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్నా మహిళలు అంత సంతోషంగా లేరన్నది కూడా అంతే వాస్తవం. అంతకు మించి ఇప్పటి వరకూ ఏ పథకాన్ని అమలు చేయకపోవడం.. అదిగో.. ఇదిగో అంటూ తేదీలు మారుస్తూ కాలయాపన చేస్తుండటంతో ప్రజలపై కూటమి ప్రభుత్వం పట్ల ఆశలు సన్నగిల్లినట్లే కనపడుతుంది ఇక ప్రధానమైన వర్గం రైతులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఏ పంటకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడంతో గతమే మేలన్న అభిప్రాయానికి అన్నదాతలు వచ్చే అవకాశముంది. మిర్చి రైతులను ఆదుకుంటున్నామని ప్రభుత్వం హడావిడి చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఏ పంటకు సరైన ధర లభించడం లేదని రైతాంగం ఆందోళన చెందుతుంది. మరొక వైపు అన్నదాత సుఖీ భవ పథకాన్ని ఇస్తామని ప్రకటిస్తున్నా తమ ఖాతాల్లో పడేంత వరకూ ఎవరికీ నమ్మకం లేదు. అందులో ప్రతి పథకంలో లబ్దిదారుల ఎంపిక ఎలా ఉంటుంది? తమ పేరు అందులో ఉంటుందా? లేదా? అన్న సందేహాలు కూడా కర్షకులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. ఇక మహిళలకు ఉచిత బస్సు పథకం ఊసే లేకపోవడంతో పాటు పద్దెనిమిదేళ్లు నిండిన వారికి ప్రత్యేకంగా నిధులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దాని పేరు కూడా తలవడం లేదు. గత వైసీపీ హయాంలో ఏదో ఒక రూపంలో డబ్బులు వచ్చేవి చేతుల్లో ఉండేవి. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా తమకు అందలేదన్న నిరాశా, నిస్పృహలు అయితే బాగా కనపడుతున్నాయి. ఏ పథకాన్ని అమలు చేయాలన్నా నిధులు లేవని ప్రభుత్వం పదే పదే చెబుతుండటంతో తమకు ఇప్పట్లో అవి దరి చేరే అవకాశం లేదన్న నిర్ణయానికి వచ్చారు. అయితే అధికార పార్టీని ఏమీ అనలేక, తమలో తాము మహిళలు ఆర్థికంగా చితికిపోక తప్పదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది.. ఇక గత వైసీపీ ప్రభుత్వంలోనూ జగన్ ఇలాగే భావించారు. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉందని, తనను పథకాలే తిరిగి గెలిపిస్తాయని జగన్ గట్టిగా నమ్మారు. కానీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత మైండ్ బ్లాంక్ అయింది. ఇప్పుడు కూడా కూటమి పార్టీల పరిస్థితి అలాగే ఉంది. ఈయన కంటే ఆయనే బెటర్ అన్న భావనకు ప్రజలు వచ్చే అవకాశముంది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళుతున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో జనం మాత్రం అంతగా సంతృప్తికరంగా లేరన్నది వాస్తవం. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొంత ఇబ్బందులు పడుతున్నారు. జనంలోకి వెళ్లి వారికి నచ్చ చెబుదామన్న చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కొన్నిచోట్ల మహిళలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా అధికారుల నుంచి వచ్చే నివేదికలను కాకుండా క్షేత్రస్థాయి కార్యకర్తల ఒపీనియన్ తీసుకుంటే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి

# సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి: పెన్ పవర్:** తిరుపతి రైల్వే స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. తరువాత ఈస్ట్ పోలీస్ స్టేషన్లో కర్నాలు వీధి నుండి పూర్ణకుంభం సర్కిల్ వరకు ఏర్పాటుచేసిన 19 కెమెరాలను ఎస్పీ పరిశీలించారు. భూదేవి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను స్వయంగా పరిశీలించారు. సిసి కెమెరాలు క్వాలిటీ సంబంధించి క్లారిటీగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన సహించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా కనక భూషణం లేఔట్ లో గల పద్మావతి పార్కు, గోపాల్ రాజ్ కాలనీ, సీతమ్మధార రోడ్డు, శాంతినగర్ కాలనీలోని ప్రజలతో మాట్లాడారు. తిరుపతిలో పోలీసింగ్ పనితీరు ఎలా ఉంది..? ప్రతిరోజు రాత్రి సమయంలో నైట్ బీట్ పోలీసులు వస్తున్నారా..? లేదా .?అనే విషయాన్ని కాలనీలోని మహిళలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో ఆకతాయిలు ఎవరైనా అల్లరి చేస్తున్నారా..? అలాంటివి ఉంటే వెంటనే తమ దృష్టి తీసుకురావాలని మహిళలకు సూచించారు. పోలీస్ పరంగా మీకు ఎమైన సమస్యలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. స్థానిక పోలీసులు స్పందించని పక్షంలో ఫోన్ ద్వారా గాని స్వయంగా తన కార్యాలయానికి వచ్చి గాని తెలపాలని కాలనీ వాసులకు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిఘా ఉంచుతామని తెలిపినారు. ప్రశాంతతకు నిలయమైన తిరుపతిలో ఎవరైనా రాత్రి సమయంలో గానీ, పగలు సమయంలో గానీ ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీ హేమంత్ ట్రైనీ ఐపిఎస్, కె రవి మనోహర ఆచారి, అదనపు ఎస్పీ పరిపాలన, శ్రీలత డిఎస్పి మహిళ పిఎస్ సాధిక్ అలీ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

# రాజాం లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

**శ్రీకాకుళం: పెన్ పవర్:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు ఫ్రూట్స్ అమ్మకాల దుకాణాలపై తనిఖీలను నిర్వహించారు. పట్టణంలో పండ్ల దుకాణదారులపై తరచుగా వస్తున్న ఫిర్యాదులు మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారులు దామోదర్ నాయుడు, బలరాం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కాటాలను పరిశీలించి, తూకాలు సరిగా లేని కాటాలు సిజ్ చేసి పదిమందిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.ఇకపై తూకల్లో తేడాలు వస్తే కఠినమైన చర్యలతో ఉంటాయిని హెచ్చరించారు.

# కిడ్నాప్ కేసు సుఖాంతం

**నల్లగొండ: పెన్ పవర్:** జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ కేసు సుఖాంతం అయింది. ఈ నెల 4న మధ్యాహ్నం సమయంలో బాలుడిని నకిరేకల్ మండలం, మాంద్ర కు చెందిన దుండగుడు సీతారాములు ఎత్తుకుపోయాడు. -బాధితుల ఫిర్యాదుతో 2 టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. బాధిత కుటుంబం గత మూడేళ్ళుగా ఆసుపత్రి ఆవరణలోనే నివాసనీ ఉంటుంది. అక్కడే నివాసముంటున్నా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోలేదు. సిసి ఫుటేజ్ లో చూయించిన సమయానికి ఆ లొకేషన్లో కాల్ డేటా తీసారు పోలీసులు.

# ఆల్ టైం టాప్-5 వన్డే బ్యాటర్లు ఎవరో చెప్పిన డివిలియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా మాజీ కెప్టెన్.. విధ్వంసకర ఆటగాడు ఎబి డివిలియర్స్ వన్డే క్రికెట్ లో తన ఆల్ టైం టాప్ 5 బ్యాటర్స్ ఎవరో చెప్పాడు. ఈ లిస్ట్ లో ముగ్గురు భారత క్రికెటర్లతో పాటు.. ఆస్ట్రేలియా,సౌతాఫ్రికా నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేశాడు. సనత్ జయసూర్య, సౌరవ్ గంగూలీ, సంగక్కర, బ్రియాన్ లారా, రాహుల్ ద్రవిడ్, జయవర్ధనే లాంటి దిగ్గజ బ్యాటర్లను డివిలియర్స్ పట్టించుకోలేదు. డివిలియర్స్ టాప్ 5 ఆటగాళ్లెవరో ఇప్పుడు చూద్దాం.

**రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా):**
పాంటింగ్ ఆస్ట్రేలియా వన్డే జట్టును కెప్టెన్ గా, బ్యాటర్ గా అద్భుతంగా నడిపించాడు. 1999 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో పాంటింగ్ సభ్యుడిగా ఆన్నాడు. ఇక పాంటింగ్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా 2003, 2007 వన్డే ప్రపంచ కప్ లను గెలుచుకుంది. బ్యాటర్ గా 375 వన్డేల్లో పాంటింగ్ 13704 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలు.. 82 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**జాక్వెస్ కల్లిస్ (సౌతాఫ్రికా):**
సౌతాఫ్రికా ఆల్ టైం బెస్ట్ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ ప్రపంచంలో ఆల్ టైం బెస్ట్ క్రికెటర్లలో ఒకడు. 1998 సౌతాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 328 వన్డేల్లో 44 యావరేజ్ తో 11579 పరుగులు చేశాడు. 17 సెంచరీలతో పాటు ఏకంగా 86 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**మహేంద్ర సింగ్ ధోనీ (ఇండియా):**
టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సారధ్యంలో భారత క్రికెట్ జట్టు వరల్డ్ కప్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. వన్డేల్లో వన్ ఆఫ్ ది బెస్ట్ ఫినిషర్ గా పేరు తెచ్చుకున్నాడు. 350 వన్డేల్లో 50 యావరేజ్ తో 10773 పరుగులు చేశాడు. వీటిలో 10 సెంచరీలతో పాటు 73 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**సచిన్ టెండూల్కర్ (ఇండియా)**
క్రికెట్ గాడ్.. ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ గా సచిన్ టెండూల్కర్ కు పేరుంది. కానీ సెహ్వాగ్ ను సచిన్ 2వ స్థానానికి పరిమితం చేశాడు. వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా సచిన్ ఇప్పటికీ టాప్ లో కొనసాగుతున్నాడు. ఓవరాల్ గా దిగ్గజ టెండూల్కర్ 463 వన్డేల్లో 18,426 పరుగులు చేశాడు. వీటిలో 49 సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్ కూడా సచిన్ కావడం విశేషం.

**విరాట్ కోహ్లీ (ఇండియా)**
కోహ్లీ అత్యంత నిలకడ.. మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యాన్ని గుర్తించి టాప్ ర్యాంక్ ఇచ్చాడు. వన్డేల్లో కోహ్లీ టాప్ బ్యాటర్ గా పేరు తెచ్చుకున్నాడు. దశాబ్ద కాలంగా భారత బ్యాటింగ్ లైనప్‌కు మూలస్తంభంగా ఉన్న కోహ్లీ.. 58 సగటుతో దాదాపు 14 వేల పరుగులను సాధించాడు. 50 సెంచరీలతో వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. టైటిల్ విజేత, రన్నరప్‌కు ప్రైజ్ మనీ ఎంతంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కోసం భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) రెండు జట్లు ఈ బ్లాక్ బస్టర్ సమరంలో అమీతుమీ తెలుసుకోనున్నాయి. టోర్నీ మొత్తం ఓటమి లేకుండా అద్భుతంగా ఆడిన టీమిండియా ఈ మ్యాచ్ లో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు జరుగుతుంది. టాస్ 2:00 గంటలకు వేస్తారు. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టుకు జాక్ పాట్ లభించనుంది. విజేత, రన్నరప్ లకు ఎంత ప్రైజ్ మనీ లభిస్తుందో ఇప్పుడు చూద్దాం. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో గెలిచిన జట్టు భారీ మొత్తం అందుకోనుంది. విజేతగా నిలిచిన జట్టుకు %వి%2.24 మిలియన్లు ప్రైజ్ మనీ దక్కనుంది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా రూ.19.49 కోట్ల రూపాయాలు. చివరిసారిగా జరిగిన 2017 ఎడిషన్ కంటే 53 శాతం టోర్నీ ప్రైజ్ మనీ పెరగడం విశేషం. రన్నరప్ గా నిలిచిన జట్టుకు 1.12 మిలియన్లు (రూ. 9.74 కోట్లు) అందజేస్తారు. ఫైనల్లో ఇండియా గెలిస్తే గ్రూప్-స్టేజ్ ప్రైజ్ మనీతో సహా %వి%2.46 మిలియన్లు (సుమారు రూ. 21.4 కోట్లు) గెలుచుకుంటారు. అయితే ఓడిపోతే మాత్రం సుమారు రూ 11.2 కోట్లు అందుకుంటారు. సెమీఫైనల్ లో ఓడిపోయిన జట్లకు రూ. 5.20 కోట్లు.. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి గెలుపుకు రూ. 29.5 లక్షలు లభిస్తాయి. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3.04 కోట్లు.. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1.21 కోట్లు ప్రైజ్ మనీ దక్కుతుంది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో ఇండియాపై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ సిద్ధమైంది. న్యూజిలాండ్ గెలిచిన రెండు ఐసీసీ టోర్నీలో భారత్ పైనే గెలవడం విశేషం. భారత్ విషయానికి వస్తే 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో పాటు సంయుక్త విజేతగా నిలిచింది. శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వర్షం కారణంగా జరగలేదు. 2013 లో భారత్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఈ ఫైనల్లో 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆదివారం జరగబోయే ఫైనల్లో ఏ జట్టు గెలిచినా రెండో సారి ఛాంపియన్స్ ట్రోఫీ అందుకుంటుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది.

# టీమిండియాకు గుడ్ న్యూస్.. గాయంతో ఫైనల్ మ్యాచ్‌కు హెన్రీ ఔట్!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు ముందు న్యూజిలాండ్ బిగ్ షాక్ తగలనుంది. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ గాయం కారణంగా భారత్ తో జరగబోయే ఫైనల్ మ్యాచ్ కు అనుమానంగా మారింది. వస్తున్న నివేదికల ప్రకారం హెన్రీ ఫైనల్ ఆడడం దాదాపుగా అసాధ్యంగానే కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ కివీస్ బౌలర్ భుజం గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. అతని గాయంపై శుక్రవారం (మార్చి 7) న్యూజిలాండ్ హెడ్ కోచ్ గ్యారీ స్టీడ్ బౌలర్ గురించి అప్‌డేట్ ఇచ్చాడు. తనకి ఫిట్‌నెస్ స్థితి ఇంకా తెలియదని చెప్పాడు. హెన్రీ అప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడం. ఫైనల్ కు అందుబాటులో ఉండాలని ఆశిస్తున్నాం. అని గ్యారీ స్టీడ్ చెప్పాడు. ఫైనల్ మ్యాచ్ కు మరో రోజు మాత్రమే సమయం ఉంది. ఈ లోపు హెన్రీ కోలుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. లాహోర్ వేదికగా బుధవారం(మార్చి 5) సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్లో హెన్రీ గాయపడ్డాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను క్యాచ్ పట్టడానికి డైవ్ చేసిన ఈ కివీస్ పేసర్ భుజానికి గాయమైంది. కాసేపు గ్రౌండ్ లో ఇబ్బందిపడ్డారు. హెన్రీ త్వరగా కోలుకుని ఇండియాతో జరిగే ఫైనల్ మ్యాచ్ కు అందుబాటులో ఉండాలని మరో అద్భుత ప్రదర్శన ఇవ్వాలని ఆశిస్తోంది. హెన్రీ మ్యాచ్ సమయానికి కోలుకోపోతే అతని స్థానంలో ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో మాట్ హెన్రీ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 16.70 యావరేజ్ తో 10 వికెట్లు పడగొట్టి టోర్నీ టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో సత్తా చాటి 27 ఏళ్ల ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత్‌పై ఐదు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలో పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ పేరిట ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీ రికార్డును హెన్రీ బద్దలు కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తుది సమరానికి భారత్, న్యూజిలాండ్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఆదివారం (మార్చి 9) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇదే గ్రూప్ దశలో ఆడిన మ్యాచ్ లో భారత్ విజయం సాధించింది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. ఆదివారం జరగబోయే ఫైనల్లో భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తుంటే.. ఐసీసీ టోర్నీల్లో భారత్ పై అద్భుతమైన రికార్డ్ ఉన్న కివీస్ టీమిండియాకు షాక్ ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది



ప్రగ్యా ఏంజెల్ కంటే తక్కువ కాదు

# ప్లాప్ ల్లో ఉన్న పూరితో ఛాన్స్ తీసుకుంటారా?



డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ఎలాంటి ఫేజ్ లో ఉన్నారో చెప్పాల్సిన పనిలేదు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' తో రెండు భారీ ఫ్లాప్ లు అందుకున్నారు. తదుపరి ఏ హీరోతో సినిమా చేస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. మ్యాచో స్టార్ గోపీచంద్ పేరు వినిపిస్తుంది కానీ కన్ఫర్మేషన్ లేదు. గోపీచంద్ కూడా ఫ్లాప్ ల్లోనే ఉన్నాడు. ఫాంలో ఉన్న డైరెక్టర్లు అంతా హిట్ ఉన్న హీరోలవైపే చూస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే పూరి-గోపీ మళ్లీ కలుస్తున్నారు? అనే ప్రచారానికి బలం చేకూరుతుంది. అయితే ఇంతలోనే మరో ప్రచారం కూడా తెరపైకి వస్తుంది. అక్కినేని వారసుడు అఖిల్ తో పూరి ప్రాజెక్ట్ సెట్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తుంది. ఆ ఛాన్స్ తీసుకుంటుంది కూడా కింగ్ నాగార్జున అనే అంటున్నారు. అకిల్ ఇప్పటి వరకూ సరైన మాస్ సినిమా తీయలేదు. లవ్ స్టోరీలు చేసాడు. ఏజెంట్ తో యాక్షన్ సినిమా చేసాడు. పైగా ఈ సినిమా అంచనాలు కూడా అందుకోలేదు. దీంతో నాగార్జున ఓ అటెంప్ట్ పూరితో చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నాడుట. అలాగని ఈ చిత్రం ఇప్పటికిప్పుడు పట్టాలెక్కించేది కాదు. అకిల్ కోసం ఓ మంచి మాస్ స్టోరీ సిద్ధం చేయమని పూరికి నాగ్ సంకేతాలిచ్చినట్లు మాత్రమే తెలిసింది. మరి అది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం అకిల్ %-%వినరో భాగ్యము విష్ణుకథ - ఫేమ్ మురళికిషోర్ దర్శకత్వంలో 'లెనిన్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా అన్నిపనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అవుతుందని సమాచారం. అలాగే యూవీ క్రియేషన్స్ లో కూడా అఖిల్ ఓ సినిమా చేయాల్సింది. అనీల్ అనే కొత్తకుర్రాడ్నిపరిచయం చేస్తూ యూవీ ఈ సినిమా ప్లాన్ చేస్తోంది. లెనిన్ తర్వాత ఈ సినిమా ఉండే అవకాశం ఉంది. ఆ తర్వాతే పూరి నాగ్ ని స్టోరీతో మెప్పిస్తే అకిల్ తో ఛాన్స్ ఉండొచ్చు.



అరియానా యొక్క అందమైన రెడ్ డ్రెస్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com